ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone: 74212, 74343

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం!
వారం వారం తప్పక చదవండి
★
వెల : 50 పైసలు

సంపుటి 13 : : సంచిక 236 | విజయవాడ, మార్చి 7, 1973 బుధవారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

122918

శ్రీ జగ్‌జీవన్‌రామ్, పంత్‌లతో శ్రీ బి. వి. చర్చలు

"తక్షణమే ఆంధ్రప్రదేశ్ విభజన జరగా"లని ఉద్యమ నాయకుని పునరుద్ఘాటన

తమ సంప్రతింపులు "సుహృద్భావ పూరితం, ఆశావహం" అని శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

జాప్యం చేయడంవల్ల ఉద్యమం కాంగ్రెస్ చేయిదాటి పోగలదని ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 6—

ప్రత్యేకాంధ్రోద్యమ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు రక్షణ శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన త్వరగా జరగాలన్న తన విజ్ఞప్తిని పునరుద్ఘాటించారు.

తమ చర్చలు "సుహృద్భావంతో" జరిగినవని, ఫలితం ఆశావహమని శ్రీ సుబ్బారెడ్డి పత్రికలవారికి చెప్పారు.

శ్రీ సుబ్బారెడ్డి నేటి సాయంత్రమే కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ శంకర్‌దయాళ్ శర్మను కలుసుకొననున్నారు.

నిన్న శ్రీ సుబ్బారెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో అరగంటసేపు చర్చలు జరిపారు. రాష్ట్ర విభజన అవసరం గురించి వివరిస్తూ ఒక "నోట్" కూడా ఆయన సమర్పించారు. తరువాత కేంద్ర హోం మంత్రి శ్రీ దీక్షిత్‌ను కూడా కలుసుకొని సంభాషణలు జరిపిన వివరములు, ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పాటు మినహా మరొకటి ప్రజలకు సమ్మతం కాజాలదని స్పష్టం చేసిన సంగతి పాఠకులకు తెలిసినదే.

చర్చలు "ఆశావహంగా వున్నవని చెప్పడానికి కారణం, ఆంధ్రప్రదేశ్ విభజన జరగాలన్న తన కోరికవల్ల కేంద్రం నాయకులు నిర్దిష్టంగా అభిప్రాయం తెలపకపోయినప్పటికీ తన వివరణను వారు శ్రద్ధగా విని నందుకోవడమేనని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

శ్రీ పంత్‌తో ఆయన సుదీర్ఘ సంభాషణలు జరిపారు.

ఇంతవరకు ప్రధానిగాని, హోం మంత్రిగాని, శ్రీజగ్‌జీవన్‌రామ్‌గాని, కె. సి. పంత్‌గాని ఎవరూ రాష్ట్ర విభజనకు ప్రత్యామ్నాయ మార్గమేదీ తనకు సూచించలేదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

ఈ సాయంత్రం శ్రీ సుబ్బారెడ్డి ఆర్థిక మంత్రి శ్రీ చవాన్‌ను కూడా కలుసుకోనున్నారు.

గురువారంనాడు ఢిల్లీ నుంచి వెళ్ళిపోవాలని శ్రీ సుబ్బారెడ్డి భావిస్తున్నారు.

రాష్ట్ర విభజనకు త్వరలో నిర్ణయం తీసుకోకపోతే, రాష్ట్రంలో పరిస్థితి మొత్తం అదుపు తప్పిపోగలదని తాను కేంద్ర నాయకులకు నచ్చచెప్పానని శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

ప్రస్తుత పాలిపేత వర్గాలు కొనసాగినట్లయితే ఆంధ్రోద్యమం కాంగ్రెసుచేతులు దాటి ఇతర పార్టీల చేతులలోకి వెళ్ళగలదని ఆందోళన చెందుతున్నానని ఆయన అన్నారు.

గుంటూరులో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ జరిపిన ఊరేగింపు

కొత్తగా ఎమర్జన్సీ రైలు మార్గం

దక్షిణాది నగల ఆందోళనల దృష్ట్యా

న్యూఢిల్లీ, మార్చి 6 — దక్షిణ రాష్ట్రాలలో ఆందోళన పండర్చింగా రైలు కమ్యూనికేషన్ల నిమిత్తం బొంబాయి నుంచి పశ్చిమ కోస్తా వెంట ప్రత్యామ్నాయ కొత్త రైలు మార్గం నిర్మించాలన్న ప్రతిపాదన కేంద్రం పరిశీలనలో వున్నది.

ఈ విషయం రైల్వేశాఖ సహాయ మంత్రి శ్రీ ఖురేషీ నేడు లోక సభలో చెప్పారు.

ఇందుకై, కరవు నివారణ పనులలో భాగంగా అష్టా నుంచి దాస్గాన్ (108 కిలోమీటర్లు) వరకు త్రవ్వకం పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరిగాయని కూడా మంత్రి తెలిపారు.

ఇరిగేషన్ పనులకు రాష్ట్రాలకు 152 కోట్ల బదిలీ

న్యూఢిల్లీ, మార్చి 6—చిన్న నీటి పారుదల కార్యక్రమాల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు మొత్తం 152.40 కోట్లు ఇవ్వడం జరిగిందని వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నిన్న లోకసభలో చెప్పారు.

దేశ ఆర్థిక పరిస్థితి మెరుగవుతున్న సూచన

లోకసభలో శ్రీ వై. బి. చవాన్ ప్రకటన

ధరల పెరుగుదలపై శ్రీ జ్యోతిర్మయిబసు తీర్మానం తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 6— దేశ ఆర్థిక పరిస్థితి మెరుగవుతున్నట్టు సూచనలు కనపడుతున్నాయని ఆర్థిక శాఖామంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో ప్రకటించారు.

ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువుల ధరలు నిరవధికంగా పెరగడాన్ని నిరోధించడంలో ప్రభుత్వ వైఫల్యంపై రెండు రోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ కడచిన కొన్ని నెలలుగా ధరలు విపరీతంగా పెరిగిపోయాయని. అందువల్ల ఆందోళన పెరుగుతున్నట్టు నిస్సంకోచంగా అంగీకరించి తీరవలెనని అన్నారు.

1971లో పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చిన ఫలితంగా విపరీతమైన లోటు బడ్జెట్టును అనుసరించడంచేత, 1972లో దేశంలో దుర్భిక్షం ఏర్పడడంచేత ధరలు పెరిగాయని వివరించాడు.

ఇప్పుడు పరిస్థితి మెరుగవుతున్నట్టు సూచనలు కానవస్తున్నాయని. ఈ సంవత్సరం రాబి పంట దిగుబాటు మున్నెన్నడూ లేనంతగా వుండడం తథ్యమని అన్నారు.

కడచిన సంవత్సరం పారిశ్రామికోత్పత్తి ఏడు శాతం పెరిగింది. అయితే విద్యుత్ కొరతవల్ల కడచిన కొలదినెలలుగా ఉత్పత్తి కొంచెం తగ్గింది.

ఇండియాలో వాతావరణ పరిస్థితుల తీరునుబట్టి చూస్తే 1973-74 లో వర్షాలు అనుకూలంగా వుండవచ్చునని శ్రీ చవాన్ అన్నారు.

రాబి పంట పెరిగితే సహజంగానే ప్రొక్యూర్‌మెంట్ కూడా పెరుగుతుందని వివరించారు.

గుత్తాధిపత్యం వహించే కంపెనీలపట్ల ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తున్నందువల్ల ధరలు పెరిగిపోతున్నట్టు ప్రతిపక్ష సభ్యులు చేసిన ఆరోపణలను పూర్తిగా శ్రీ చవాన్ ఖండించారు.

కడచిన సంవత్సరంలోనే ప్రభుత్వం బొగ్గుగనులు, ఇండియన్ కాపర్, జనరల్ ఇన్సూరెన్స్‌లాంటి సంస్థలను స్వాధీనం చేసుకొనినట్లు వివరించారు.

పెరల్ బక్ అస్తమయం

డన్‌బి, మార్చి 6— ప్రఖ్యాత నవలా రచయిత్రి పెరల్-ఎస్-బక్ నేడిక్కడ ఆమె వ్యామోహంలో మరణించారు.

ఆమె పులిట్జర్, నోబెల్ బహుమతులు పొందారు.

ఆమె చైనా గ్రామీణ జీవితంపై రచనలు చేసి కోట్లాది పాఠకుల ఆదరణ పొందారు.

బీహార్ అసెంబ్లీలో కొందరు ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

పాట్నా మార్చి. 6— ఎస్. ఎస్. పి. సభ్యులు శ్రీ వినాయక్‌ప్రసాద్ ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే జవాబు అసంతృప్తికరంగా వున్నదని పేర్కొంటూ బీహార్ అసెంబ్లీలోని కమ్యూనిస్టు, సోషలిస్టు సంయుక్త సోషలిస్టు పార్టీల సభ్యులు నిన్న వాకౌట్ చేశారు.

మార్చి రెండున కరగిలో జరిగిన పోలీసు కాల్పులపై చర్చకు అవకాశమివ్వాలని తీర్మానంలో కోరారు.

వాకౌట్‌లో పాలక కాంగ్రెస్, జనసంఘ్ సభ్యులు పాల్గొనలేదు.

వక్ఫ్‌లైట్ ఫైలర్ల డిఫెన్స్ విరుదలకు సంబంధించి ఏప్రిల్ 20 నుంచి రెండు రోజులపాటు పనిస్తు జరుగుతుంది.

శ్రీమతి గాంధీతో యుగోస్లావియా ప్రధానమంత్రి చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 6— యుగోస్లావియా ప్రధానమంత్రి జెరూల్ బిజెడిక్ నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో 75 నిమిషాలసేపు అంతర్జాతీయ పరిస్థితిపై చర్చలు జరిపారు.

చర్చలు స్నేహపూర్వకంగా, సుహృద్భావ దోరణిలో జరిగినవి.

అలీన దేశాల శిబిరాగ్ర పథ, వియత్నాం పశ్చిమాసియా, యూరప్ భద్రతా చర్చలలో ప్రస్తావనకు వచ్చినవి.

ఉభయుల అభిప్రాయాల మధ్య పన్ని హిత సామ్యం కనబడిందని అధికారవర్గాలవారు చెప్పారు.

ఇరాన్ విద్యామంత్రి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, మార్చి 6— పదిరోజుల సుహృద్భావ పూర్వకంగా పర్యటన జరపడానికి ఇరాన్ విద్యామంత్రి మీడంపార్స్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

ఢిల్లీ విమానాశ్రయంవద్ద అమెకు ప్రొఫెసర్ నూరుల్‌హసన్ స్వాగతం చెప్పారు.

నేటి సాయంత్రం ఆమె ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరిపారు.

డాక్టర్ కె. ఎల్. రావు

హైదరాబాద్, మార్చి 6— కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఎనిమిదవ తేదీ ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడకు వస్తారు. ఆమరుదటి రోజు ఉదయం ఢిల్లీ తిరిగి వెళతారు.

విద్యాసంస్థలకు విద్యార్థుల హాజరు పరిస్థితి మెరుగుదల

తొమ్మిది జిల్లాలలో 50 శాతం వరకు పెరిగినట్టు ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

మంగళవారంనాడు మూడు చోట్ల పికెటింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6— ఆంధ్ర ప్రాంతంలోని 12 జిల్లాలలోను తొమ్మిది జిల్లాలలో విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని. హాజరౌతున్న విద్యార్థుల సంఖ్య నూటికి 50 వంతులకు పెరిగినదని నేటి సాయంత్రం ఇక్కడకు అందిన అధికార సమాచారం వల్ల తెలుస్తున్నది.

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు విలేకరులతో మాట్లాడుతూ, కొన్ని జిల్లాలలో విద్యార్థుల హాజరు 30 నుంచి 80 శాతంవరకు కలదని చెప్పడించారు.

ఈ కింది పేర్కొన్న జిల్లాలలో విద్యాసంస్థలు పనిచేస్తున్నాయి: అనంతపురం, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, శ్రీకాకుళం.

మూడుచోట్ల మాత్రమే పికెటింగ్: 46 మంది అరెస్టు

మొత్తం ఆంధ్ర ప్రాంతంలో మూడు చోట్ల మాత్రమే పికెటింగ్ జరిగినట్టు వార్తలు అందాయి

విదేయులైన ప్రభుత్వోద్యోగులు పనులకు హాజరవుతుండగా వారిని నిరోధించడానికి కొంతమంది యత్నించగా నెల్లూరులో 46 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.

నందిగామలో పికెటింగ్ చేసినందుకు ఫుగ్గురు ఉపాధ్యాయులను అరెస్టు చేశారు.

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయాలని కోరుతూ నేడు విజయవాడలో యువజన కాంగ్రెసు కార్యాచరణ సమితి, కాకాని బ్రిగేడ్‌కు చెందినవారు పికెటింగ్ చేయగా వారిని పోలీసులు చెదరగొట్టారు.

విశాఖజిల్లాలో 154 మంది గెజిటెడ్ ఆఫీసర్ల హాజరు

విశాఖపట్నం జిల్లాలో 154 మంది గెజిటెడ్ ఆఫీసర్లు నేడు పనులకు హాజరైనట్టు నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చిన సమాచారం చేరింది.

శ్రీ గిరి ఆహ్వానానికి మలేసియా ప్రధాని అంగీకారం

కౌలాలంపూర్, మార్చి 6— విలైనంత త్వరలో భారత దేశంలో పర్యటించాలని రాష్ట్రపతి శ్రీ గిరి చేసిన ఆహ్వానాన్ని మలేసియా ప్రధాని టున్ అబ్దుల్ రజాక్ అమోదించారు.

తాను రచించిన "కొట్టాడిపుందికి ఉద్యోగాలు" "భారత పరిశ్రమలలో కార్మిక సమస్యలు" అన్న గ్రంథాలను కూడా శ్రీ గిరి. శ్రీ రజాక్‌కు బహూకరించారు.

పన్నులు ఎగవేసేవారిపై కఠినమైన చర్యలు

లా కమిషన్ సిఫారసుల గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6— పన్నులు ఎగవేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్న లాకమిషన్ సిఫారసులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని. అంతరంగిక భద్రతాచట్టం క్రింద వారిని అరెస్టు చేయాలా అన్న విషయాన్ని కూడా పరిశీలిస్తున్నదని. కేంద్ర ఆదాయ, వ్యయపు శాఖ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నేడు రాజ్యసభలో చెప్పారు.

పరిమితమైన కంపెనీనుంచి పన్నుల బకాయిలను రాబట్టడమనేదుకూడా, మరొక కంపెనీలో పరిమితమైన కంపెనీ మేనేజింగ్ డైరెక్టరీ ఆస్తులను స్వాధీనపరచుకునే అవకాశం కల్పిస్తూ చట్టాన్ని ప్రభుత్వం సవరించగలదా అని శ్రీ నిరేన్ ఘోష్ వేసిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ గణేష్ పై విధంగా చెప్పారు.

ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలకు సంబంధించినంతవరకు పన్నుల బకాయిలు అశ్రద్ధవల్లనే పేరుకుపోయాయని డైరెక్టర్లు బుజువు చేయని సందర్భాలలో, డైరెక్టర్ల వ్యక్తిగత ఆస్తులనుంచి బకాయిలను రాబట్టగలవని మంత్రి చెప్పారు.

మంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ. పరోక్షపు పన్నుల గురించి ప్రభుత్వం ఆమోదించిన మేరకు వాంఛూ కమిటీ సిఫారసులను అమలుపరిచేందుకు పార్లమెంటు ప్రస్తుతపు సమావేశంలో ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న సమగ్రమైన బిల్లులో, పన్నుల బకాయిలు పేరుకుపోయేందుకు దారితీసే దీర్ఘకాలికమైన లిటిగేషన్‌కు పన్ను చెల్లింపుదారులు దిగకుండా అదుపుచేసే అంశాలు కూడా వుండగలవని చెప్పారు.

పన్నుల బకాయిల సమస్య గురించి ప్రభుత్వం "తీవ్రంగా ఆందోళన పడుతుంది"ని ఆయన అన్నారు.

ఈ బకాయిల మొత్తం తగ్గేటట్టు "కట్టు దిట్టమైన చర్యలు" తీసుకోవడం జరిగిందని అన్నారు

టిక్కాఖాన్ జోర్డాన్, సౌదీ అరేబియాల పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 6— పాకిస్తాన్ సైన్యాధిపతి జనరల్ టిక్కాఖాన్ రెండు వారాలపాటు జోర్డాన్ సౌదీ అరేబియా దేశాలు పర్యటించ నున్నదని రేడియో పాకిస్తాన్ తెలిపింది.

(జోర్డాన్‌లో ఒక సైనిక ప్రతినిధి బృందాన్ని అభివృద్ధి పరచడానికి పాకిస్తాన్, జోర్డాన్ సైన్యానికి కక్షిణ యివ్వడంలో సహాయపడుతున్నది.

బుధవారంనాడు టిక్కాఖాన్ అమ్మాన్‌కు బయలుదేరి వెళతారు. 14 వ తేదీన సౌదీ అరేబియా వెళతారు.

వివాహానికి వయఃపరిమితి

పెంచేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, మార్చి 6— వివాహం చేసుకునేందుకు కనీసం ఎదుగవలసిన వయస్సు దానికి సంబంధించిన తుది ప్రతిపాదనలను ప్రభుత్వం పూర్తి చేసిందని నేడు లోకసభలో న్యాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ సీతారామ్ సింగ్ తెలిపారు.

కర్నూలు జిల్లాలో దుర్భిక్ష పరిస్థితి

లెజిస్లేటర్లతో స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మార్చి 6— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ పిడితల రంగారెడ్డి, జిల్లాలో వాతావరణ పరిస్థితులను గురించి లెజిస్లేటర్లతోను, పనితుల అధ్యక్షులతోను చర్చలు జరిపే నిమిత్తం నేటి మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి ఇక్కడకు వచ్చారు. రాయలసీమ అభివృద్ధి బోర్డు ఛైర్మన్ శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య శ్రీ రంగారెడ్డి వెంట వున్నారు.

స్టేట్ గెస్ట్‌హౌస్‌వద్ద శ్రీ రంగారెడ్డికి మాజీ మంత్రి శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, శాసనసభ్యులు సభ్యుడు శ్రీ వై. మహానందిరెడ్డి, అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ విష్ణుమూర్తి స్వాగతం చెప్పారు.

స్టేట్ గెస్టుహౌస్ సమీపంలోను, తుంగభద్ర బ్రిడ్జి నేతాజి టాకీసుదగ్గర ప్రదర్శనలు జరిపిన 150 మంది ఆందోళనకారులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. వీరిలో ఎన్. జి. ఓలు ప్రెస్ ఎంప్లాయీస్ వున్నారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు తగినంత బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ఇక్కడికి వచ్చిన తరువాత శ్రీ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తోను, జిల్లా రెవిన్యూ ఆఫీసర్‌తోను చర్చలు జరిపారు,

తనను వచ్చి కలుసుకోవలసిందని శ్రీ రంగారెడ్డి అందరు లెజిస్లేటర్లకు, వివిధ సమితుల అధ్యక్షులకు ఆహ్వానాలు పంపారు. అయితే పైన పేర్కొన్నవారు మినహా ఎవరూ రాలేదు.



(GT (P) 708-TEL)

1973 మార్చి 7 బుధవారం
శ్రీ వికారి నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ తదియ
తదియ: ఉ॥ 12–37 రేవతి: రా॥ 1–10
వర్జ్యం: సా॥ 1–58 నుంచి 3–29 వరకు

1973 మార్చి 8 గురువారం
శ్రీ వికారి నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ చవితి
చవితి: రా॥ 10–28 అశ్విని: రా॥ 11–52
వర్జ్యం: రా॥ 8–03 నుంచి 9–36 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

సుహృద్భావ పర్యటన

త్రానొక స్వతంత్ర రాజ్యంగా అవతరించిన నాటినుంచి ఇండియా తన ఇరుగుపొరుగు రాజ్యాలతో స్నేహసంబంధాలను పెంపొందించుకొనాలని ఆకాంక్షిస్తూనే వచ్చింది. అయితే, అన్ని సందర్భాలలోను ఇది సాధ్యం కాలేదు. పాకిస్తాన్‌తో మొదటినుంచి శత్రుత్వమే కొనసాగుతూ రాగా, చైనాతో మధ్యలో విరోధం వచ్చింది. సింహళం, నేపాల్, ఇండొనీసియావంటి దేశాలతో ప్రత్యక్షంగా వైరం లేకపోయినా, అప్పుడప్పుడు కొన్ని అపోహలు పొడచూపడం జరిగింది.

మలేసియాలో మాత్రం ఇండియా సంబంధాలు మొదటినుంచి ఒకే తీరుగా, స్నేహపూరస్సరంగానే కొనసాగుతూ రావడం ప్రత్యేకించి పేర్కొనవలసిన విషయం. మలేసియా కూడా ఇండియావలెనే పారతంత్ర్యాన్ని అనుభవించి, విముక్తిపొందిన దేశం; ఇండియావలెనే వెనుకబడిన దేశం; అంతేకాక, వివిధజాతుల వారు, మతాలవారు, భాషలవారు నివసిస్తున్న దేశం; మొదటినుంచి ఇండియావలెనే అలీన విధానాన్ని అనుసరిస్తున్న దేశం.

ఇంతేకాదు. మలేసియాలో భారతీయులు బహుళ సంఖ్యలో నివసిస్తున్నారు. వీరు హెచ్చుగా రబ్బరు, తదితరమైన తోటలలో పని చేస్తున్నారు. సకృత్తుగా జాతిసంబంధమైన కలతలు పొడచూపకపోలేదు గాని, మొత్తంపై మలేసియాలో జాతి, మత సామరస్యం సురక్షితంగానే వున్నదని చెప్పవచ్చు. ఒక భారతీయుడు మలేసియన్ మంత్రివర్గంలో సభ్యుడుగా వుండడాన్నికూడా ఈ సందర్భంలో పేర్కొనాలి.

ఇండియాపై చైనా దురాక్రమణ జరిగిన సందర్భంలో పెక్కు ఆసియా, ఆఫ్రికా దేశాలు తాటస్థ్యం వహించాయి. కాగా, మలేసియా మాత్రమే ఆ సమయంలో ఇండియాను పూర్తిగా, ధైర్యంగా సమర్థించింది. అంతేకాక, ఇటీవల బంగ్లాదేశ్ అవతరణ జరిగిన తర్వాత మలేసియా దాన్ని గుర్తించి, దౌత్య సంబంధాలు పెట్టుకొనడం కూడా జరిగింది. ఇదే విధంగా మరి పెక్కు అంతర్జాతీయ రాజకీయ సమస్యల విషయంలోకూడా మలేసియా ఇండియాతో సన్నిహిత సహకారాన్ని నెరపుతున్నది.

ప్రస్తుతం భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మలేసియాలో నాలుగు రోజులపాటు సుహృద్భావ పర్యటన జరుపుతున్నారు. దౌత్య కార్యాలయాలద్వారా సాధారణ సంబంధాలు వున్నప్పటికి, అప్పుడప్పుడు ఈ రీతిగా దేశాధినేతలు, ప్రభుత్వాధినేతలు స్వయంగా మిత్ర దేశాలలో పర్యటనలు జరపడంకూడా అవసరమే.

ఇండియా, మలేసియాల మధ్య ఇప్పటికే ఆర్థిక సహకారం కొనసాగుతున్నది. ఈ సహకారాన్ని మరింతగా, మరిన్ని విషయాలలో విస్తరించవలసిన ఆవశ్యకత వున్నది. రాష్ట్రపతి శ్రీ గిరి మలేసియా రాజు తన గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ, వాణిజ్యం, పరిశ్రమలు, సైన్సు, టెక్నాలజీ, సంస్కృతి, విద్య మొదలైన రంగాలలో ఉభయ దేశాల సంబంధాలు పెంపొందాలని సూచించారు. ఆయన ప్రస్తుత పర్యటన ఇట్టి సంబంధాల అభివృద్ధికి దోహదంచేయగలదని ఆశించవచ్చు.

ఆగ్నేయాసియాను తటస్థ మండలంగా వుంచాలని మలేసియా కొంతకాలం క్రిందట సూచించింది. ఇది ఇండియా ఆశయాలకు, ఆదర్శాలకు పూర్తిగా అనుగుణమైన సూచన. ఆగ్నేయాసియా దేశాలు పారతంత్ర్యంనుంచి విముక్తమైన తర్వాత, వాటిని ఏదో విధంగా తమ పలుకుబడిలో వుంచుకొనడానికిగాను అగ్రరాజ్యాలు ప్రయత్నించాయి. అమెరికా "సీటో" కూటాన్ని నిర్మించింది. అదే విధంగా రష్యా, చైనాలు కూడా తమ పలుకుబడిని పెంచుకొనడానికి యత్నించాయి. ఈ విధానం వల్ల ఆగ్నేయాసియా పెక్కు సంక్షోభాలకు లోనైంది. ఇట్టి సంక్షోభాలకు పరాకాష్ఠగా వియత్నాం యుద్ధాన్ని పేర్కొనవచ్చు.

ఇప్పుడు వియత్నాంలో యుద్ధ విరమణతో ఆగ్నేయాసియాను తటస్థ మండలంగా, అగ్రరాజ్యాల ప్రభావాలకు, ఒత్తిడులకు దూరంగా వుంచవలసిన ఆవశ్యకత మరింతగా పెరిగింది. ఈ ప్రాంతంలోని దేశాలు తమ శ్రేయస్సుకు ఏది దోహదకరమో ఆ విధంగా తమ విదేశాంగ విధానాన్ని ఎవరి ఒత్తిడి లేకుండా రూపొందించుకోవలసివున్నది. ఉదాహరణకు, మలేసియా ఒకప్పుడు కమ్యూనిస్టు వ్యతిరేక దేశమైనా, ఇప్పుడిప్పుడు చైనా, రష్యాలతో వ్యాపార సంబంధాలు పెట్టుకొంటూ, పాశ్చాత్య దేశాలతో వలెనే వాటితోకూడా మైత్రిని ఆకాంక్షిస్తున్నది. ఇట్టి విధానాన్నే ఆగ్నేయాసియా దేశాలన్నీ అనుసరిస్తే ఈ ప్రాంతం స్వేచ్ఛగా, నిర్భయంగా అభివృద్ధి చెందగల దనడంలో సందేహ మక్కరలేదు.

విజయపురి ఘటన వార్తపై శ్రీ కోన ప్రభాకరరావు ప్రకటన

హైదరాబాద్, మార్చి 6— శాసన సభ్యుడు శ్రీ కోన ప్రభాకరరావు ఈ క్రింది ప్రకటన చేశారు.

నేడు కొన్ని పత్రికలలో విజయపురి నుంచి పంపబడినట్లుగా ప్రచురింపబడిన వార్త సరి అయినది కాదు. శ్రీ పి. వి. నరసింహారావుగారు, మరి కొంతమందితో కలసి విజయపురి ఆదివారం సాయంత్రం చేరుకున్నాము.

అక్కడ రాష్ట్ర సమైక్యతా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడానికి అవసరమైన వసతులు పరిశీలించడానికి వెళ్ళాము. పెరేడ్‌గ్రౌండ్, కాజ్, రెస్టారెంటు ప్రదేశం, బస్‌స్టాండ్ వగైరా ప్రదేశాలన్నీ చూశాము. ఎక్కడా ఏమీ అల్లరి జరుగలేదు. మళ్ళీ తిరిగి విజయవిహార్‌కు చేరుకున్నాము.

అక్కడి గేటువద్ద పదిమంది ఎస్.జి.ఓలు "పి. వి. డౌన్ డౌన్" అని నినాదాలు చేశారు. తరువాత మేము గెస్ట్‌హౌస్‌లో అరగంటసేపు వుండి బయలుదేరాం. మళ్ళీ గేటు వద్ద రోడ్డు ప్రక్కన బాట్లతీరి 30, 40 మంది ఎస్.జి.ఓ.లు నినాదాలు చేశారు.

కాని దారికి అడ్డంరావడంకాని, ఘెరావ్ చేయడం కాని, సమైక్యతా వాదులకు అంధ్రలో గేట్లు మూసినట్లు మాకు అర్థమయ్యేలా చేయడానికి ప్రయత్నించడం కాని అందులో వారు సఫలీకృతులైనట్లు అగుపడడం కాని అబద్ధం. ఇది విలేకరి పూహ అయివుంటుంది.

"లక్ష్యంసాధించేవరకు విశ్రమించరాదు"

యలమంచిలి బహిరంగసభలో శ్రీ ఎస్. సత్యనారాయణ సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

యలమంచిలి, మార్చి 6— ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని ఉధృతం చేయాలని, లక్ష్యం సాధించేవరకు విశ్రమించరాదని ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. సత్యనారాయణ నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రోద్యమంపట్ల విముఖంగా వున్న శ్రీమతి ఇందిరా గాంధి వియంతవలె వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.

ప్రస్తుత ఉద్యమం ప్రజాస్వామ్యానికి, వియంతృత్వానికి మధ్య జరుగుతున్న పోరాటమని, ప్రజలు విభేదాలను విస్మరించి ప్రత్యేకాంధ్ర సాధించడంలో సమైక్యంగా పనిచేయాలని అయన సూచించారు.

అంతకుముందు కేంద్ర కార్యాచరణ సమితికి చెందిన శ్రీ ప్రకాశచంద్ర శతపతి ప్రసంగిస్తూ ఆంధ్రుల గౌరవాన్ని కాపాడడానికి జరుగుతున్న పోరాటమని ఆంధ్రోద్యమాన్ని వర్ణించారు.

దిమిలి యువకుల సైకిల్ ఊరేగింపు

దిమిలి గ్రామానికి చెందిన వంద మంది యువకులు సైకిళ్ళపై ఎస్. రాయవరం, లింగరాజుపాలెం, ధర్మవరం, రేగుపాలెం గ్రామాలలో జై ఆంధ్ర నినాదాలతో ఊరేగింపు జరిపారు.

ఈ ఊరేగింపు మొత్తం 20 గ్రామాలలో నుంచి వెళ్ళింది.

విద్యార్థుల నిర్ణయం

ప్రత్యేక రాష్ట్రం సిద్ధించేవరకు తరగతులకు హాజరుకావలదని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి విద్యార్థుల సంఘం కార్యవర్గం నిర్ణయించింది.

"విశ్వబంధన్" జలప్రవేశం

విశాఖలో తయారైన 63 వ సరకుల నౌక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, మార్చి 6— షిప్పింగ్ కార్పొరేషన్‌కోసం ఇక్కడ నిర్మించిన 13,900 టి. డబ్ల్యు. టన్నుల సరకుల నౌక "విశ్వబంధన్"కు హిందూస్థాన్ షిప్‌యార్డులో సీనియర్ ఉద్యోగి శ్రీ పి. రామారావు జలప్రవేశం చేయించారు.

స్థానిక నౌకా కేంద్రం నిర్మించిన 63 వ నౌక ఇది.

ఈ సందర్భంగా 11 మంది ఉద్యోగులకు అధికారులు అవార్డులు, మెడల్ పర్టిఫికెట్‌లు బహూకరించారు.

హిందూస్థాన్ షిప్ యార్డులోనే పూర్తిగా తయారైన యంత్రాలతో నిర్మించిన నౌకలలో 'విశ్వబంధన్' నాలుగవది.

బంగ్లా ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

—నేడే పోలింగ్

ఢాకా, మార్చి 6— రేపు శాంతియుతంగా పోలింగ్ జరుగడానికి హామీ వుండేందుకుగాను బంగ్లాదేశ్‌లో 15 వేలకు పైగా వున్న పోలింగ్ కేంద్రాల చుట్టూ 144 సెక్షను క్రింద నిషేధాజ్ఞలు అమలుజరిపారు. స్వతంత్ర బంగ్లాదేశ్ ఏర్పడిన తరువాత మొదటిసారిగా సాధారణ ఎన్నికలు రేపు జరగబోతున్నాయి.

దేశవ్యాప్తంగా పోలీసు, రిజర్వు పోలీసుగస్తీ ఏర్పాటు చేశారు. ముందు జాగ్రత్తల కోసం కీలక ప్రాంతాలలో సిద్ధంగా వుండవలసిందని సైన్యాన్ని కూడా ఆదేశించారు.

కొత్త పార్లమెంటులో 315 మంది సభ్యులుంటారు. వీరిలో 15 మంది మహిళా సభ్యులను 300 మంది ప్రత్యక్షంగా ఎన్నికైన ఎలెక్టోరల్ కాలేజీ ద్వారా ఎన్నుకొంటారు.

అధికార అవామీలీగ్ ఇప్పటికే 11 స్థానాలు పోటీలేకుండా గెలుచుకొంది అందువల్ల రేపు 288 నియోజక వర్గాలలో పోలింగ్ జరుగుతుంది.

జెస్సోరు ప్రమాదంలో ఒక అభ్యర్థి చనిపోవడం వల్ల ఒక నియోజక వర్గంలో పోలింగ్ నిలిపివేశారు.

నీటిపారుదల పథకాల వ్యయం పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 6— ఇప్పటికే నిర్మాణంలోవున్న 56 పెద్దతరహా నీటిపారుదల పథకాల నిర్మాణానికి 1818 కోట్లు వ్యయమవుతుందని, చతుర్థ ప్రణాళిక రూపొందించే సమయంలో అంచనావేయగా ఇపుడు వాటి వ్యయం 2618 కోట్లు అయిందని, అంటే మొదటి అంచనాల కంటె 42 శాతం పెరిగిందని మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు రాజ్యసభలో శ్రీ సూరజ్‌ప్రసాద్ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

విజయవాడలో బియ్యం పంపిణీ

విద్యార్థి కార్యాచరణ సమితి సభ్యులచే

విజయవాడ, మార్చి 6— పి. డబ్ల్యు. డి. వెటర్నరీ శ్రీ నందేమ శాఖ, ఆర్.టి.ఓ కార్యాలయాలకు చెందిన 56 మందినార్థవతరగతి సిబ్బందికి నిన్న కుటుంబానికి 18 కిలోల బియ్యం స్థానిక విద్యార్థి కార్యాచరణసమితి విద్యార్థినులు కస్తూరిబాయిపేటలో వంచిపెట్టారు.

ఈ కార్యక్రమాన్ని భానుమతి, కళ్యాణి రూనీ, పి. రంగారావు, పి. రంగప్రసాద్ నిర్వహించారు.

ధర్నాలోని మోడి పిండి మిల్లులపై ఇటీవల జరిగిన దాడుల గురించి పూర్తి వర్చ జరగాలని అయిదవ రోజున కూడా సభ్యులు పట్టుబట్టారు.

నాల్గవతరగతి సిబ్బంది డ్యూటీకి హాజరు

—కర్నూలుజిల్లా కలెక్టరు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మార్చి 6— అలూరు తాలూకాలోని నాల్గవ తరగతి ఉద్యోగులు పన్ను వసూలలో చేరినట్టు కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ టి. ఎస్. ఆర్. రావు నేడు ఇక్కడ విలేకరులకు తెలియజేశారు.

తహసీల్దారు అందరు. ముగ్గురు బి. డి. వోలు డ్యూటీకి హాజరైనట్టు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని జిల్లాపరిషత్తు హైస్కూళ్ళు, తదితర ఉన్నత పాఠశాలలు ఇంతవరకు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని వాటి నిర్వహణకు అవరోధాలు ఏర్పడినట్టు వార్తలు ఏవీ అందలేవని కలెక్టర్ శ్రీ రావు తెలిపారు.

27 మంది న్యాయవాదుల నిర్ణయం

కర్నూలుజిల్లా న్యాయవాదుల సంఘంలోని 86 మంది సభ్యులలో 27 మంది జిల్లా కలెక్టరుకు జిల్లా సివిల్ జడ్జిని కలుసుకొని తాము కోర్టులకు హాజరుకావడానికి నిర్ణయించుకున్నట్టు తెలియచేశారు.

పట్టణంలో శాంతియుత వాతావరణం త్వరలో నెలకొనేందుకు తోడ్పడాలని తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు వారు పేర్కొన్నారు.

కర్నూలు పట్టణ కార్యాచరణ సమితి విజ్ఞప్తి

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ పీతల రంగారెడ్డితోను శ్రీ ఎం. చక్రపాణితోను ఎలాంటి చర్చలు అవసరమైనా పట్టణ పౌరులకు శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తూ స్థానిక కార్యాచరణ సమితి ఒక తీర్మానం చేసింది.

మండి వరకుల సంఘ అధ్యక్షుని ప్రకటన

సమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ. లకు ఋణ రూపంలో ఆర్థిక సహాయం చేయడానికి తమ సంస్థ తరపున ఇజి అయిదు వేల రూపాయల మొత్తాన్ని కర్నూలు అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులో డిపాజిట్ చేసినట్టు మండి వర్తకుల సంఘ అధ్యక్షుడు శ్రీ ఇలూరి ఎల్లయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

శ్రీశైలంలో శివరాత్రి ఉత్సవాలు

శ్రీశైలం క్షేత్రంలో ఈ సంవత్సరం మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. శివరాత్రి నాడు లక్షలాది యాత్రికులు, భక్తులు శ్రీశైలం క్షేత్రాన్ని సందర్శించారు.

వారు పాతాళ గంగలో స్నానాదికాలను పూర్తిచేసుకొని శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ మల్లేశ్వరస్వామివార్లకు అర్చనలు జరిపారు.

శివరాత్రి సందర్భంగా శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన ప్రముఖులలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ పీతల రంగారెడ్డి, మాజీమంత్రి శ్రీ పద్దూరి సుబ్బారెడ్డి, దేవాదాయ ధర్మాదాయ సంస్థలశాఖ కమిషనర్ శ్రీ కె. వాసుదేవరావు, కర్నూలు కలెక్టర్ శ్రీ టి. ఎస్. ఆర్. రావు తదితర అధికారులు కలరు.

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ అమ్మవారికి బంగారు గొలుసు కానుకగా సమర్పించారు.

ఫ్రెంచి ఎన్నికలలో పలువురు గాలిస్టు ప్రముఖుల ఓటమి

పారిస్, మార్చి 6— ఫ్రెంచి జాతీయ శాసనసభకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో తొలి ఫలితాలలో వామపక్షంవైపుదాగా మొగ్గు కనిపించిన తరువాత ఫ్రాన్స్‌లో అధికార పక్షమైన గాలిస్ట్ (డిగోర్) పార్టీకి ప్రధానంగా పెంపొందిన కాపాడుకునేందుకు తుది తీవ్ర సమరం జరుపుతున్నది.

నిన్న ఫలితాలనుబట్టి ఓట్లలో 47 శాతం కమ్యూనిస్టు సోషలిస్టు వామపక్ష ఐక్య సంఘటన పొందగా, మిత్రమ ప్రభుత్వానికి చెందిన పక్షాలు, వాటి సానుభూతిపరులైన అభ్యర్థులు పొందిన ఓట్లు 38 శాతం వున్నాయి.

సెంటర్ రిఫార్మర్స్ మూవ్‌మెంట్ పక్షం 12 శాతం ఓట్లు సాధించింది.

దేశీయ వ్యవహారాల మంత్రి రేమండ్ మార్సెలిన్ ఒక ప్రకటన చేస్తూ, ఓటింగ్ రెండవసారి వచ్చే ఆదివారంనాడు జరుగబోతుందని, ఇది నిశ్చయాత్మకమైన ఓటింగ్ కాగలదని, ఫలితం అస్పష్టంగా వుందని, ఆదివారంనాడు ఓటింగ్‌లో మొత్తం అసెంబ్లీ స్థానాలు 490 లో 90 శాతం స్థానాల ఫలితాలు తేలగలవని చెప్పాడు.

నిన్న తొలిదశలో గాలిస్టు పార్టీకి చెందిన కొందరు ప్రముఖులు ఓటమిపొందడం విస్మయం కలిగించింది. ఓడిపోయినవారిలో విదేశాంగమంత్రి మారిస్ స్కూమన్ న్యాయశాఖ మంత్రి పేసెన్, మాజీ ప్రధాని డెల్మాస్ వున్నారు.

కాగా, ప్రస్తుతపు ప్రధాన మంత్రి పియరే మెస్మీర్ ఆర్థిక మంత్రి వాలెరీ డిస్టెంగ్ గెలుపొందిన ప్రభుత్వ నాయకులు వున్నారు. వీరికి 50 శాతం పైగా ఓట్లు సంపాదించారు. ఈ శాతం తొలి కౌంటింగ్‌లో విజయం పొందడానికి అవసరమైనమార్జిన్. ఆదివారం జరిగే మరి ఓటింగ్‌లో, అత్యధిక ఓటు పొందగల అభ్యర్థి మాత్రమే గెలుపుకు అర్హుడవుతాడు.

నిన్నటి ఓటింగ్‌లో కమ్యూనిస్టు - సోషలిస్టు వామపక్ష ఐక్య సంఘటనకు మొత్తం రెండు కోట్ల 21 లక్షల ఓట్లలో 90 లక్షల 81 వేల 142 ఓట్లు వచ్చాయి.

వచ్చే ఆదివారం నాడు జరిగే మరి ఓటింగ్‌లో వామపక్షమైన గాలిస్టులు గెలుపు సాధించగలరని పెక్కుమంది రాజకీయ విశ్లేషకులు జోస్యం చెబుతున్నారు. ఆదివారంనాడు మరి ఓటింగ్‌లో ఏ అభ్యర్థి సంపూర్ణ మెజారిటీ పొందని అన్ని నియోజక వర్గాలలోను పోలింగ్ జరుగుతుంది.

కేంద్రంతో చర్చలు జరిపేహక్కు

కాంగ్రెసు వారికి లేదనడం విడ్డూరమని శ్రీ అక్కినేని ప్రకటన

విజయవాడ, మార్చి 6— శాసన సభ్యుడు శ్రీ అక్కినేని భాస్కరరావు ఇలా ప్రకటిస్తున్నారు.

ఒకవైపున ఢిల్లీలో రాష్ట్ర అశాంతి సారథుల చర్చలు నాగుతుండగా కాంగ్రెసు నాయకులకు ప్రజల తరపున మాట్లాడే హక్కులేదనే ప్రకటనలు చేయడం బాలిశంగా వుంది. చర్చలు అనేవి ఒక నిర్దిష్ట స్థాయిలో నిర్మాణాత్మకంగా లక్ష్య సాధనకుకోసం జరపడం ఉద్యమంలో గణనీయమైన ప్రధానధారే అవుతుంది కాని వేరు కానేరదు. చర్చల నిర్వహణం ఎటుతేలినా దీనివల్ల ఉద్యమానికి బలమే చేకూరుతుంది. ఫలితాలను ఎప్పటికైనా చర్చలే తేల్చవలసి వుంటుంది అది ఎంత త్వరగా తేలితే అంతమంచిది.

చర్చలను ఈ దృష్టితో పరిశీలించవలసిందే కాని తమకు స్థానం లభించలేదనే కారణంతో వాటిని వ్యతిరేకించడంబోడం సమంజసంకాదు. ఉద్యమం నిర్వహించే వారందరకు వారి వారి స్థాయినిబట్టిచర్చలు జరిపే హక్కు స్వతహాగానే వుంటుంది. సంఘంలో రాజకీయంగా ప్రధానపాత్ర వహించే కాంగ్రెస్ నాయకులకు ఈహక్కు ఎక్కువగా వుంటుందనేది చేరే చెప్పవలసిన పనిలేదు. అందుకు వారు చొరవతీసుకున్నందుకు హర్షించవలసినేగాని విమర్శించరాదు. ఎవరు ఏ ప్రకటనలుచేసినా అన్ని స్థాయిలలోనుఉద్యమానికి బలం వచ్చేదిగా వుండాలేగాని ఉద్యమ వ్యతిరేకులకు అవకాశమిచ్చేవిగా వుండరాదు. చర్చలు పూర్తి అయ్యేవరకు వ్యాఖ్యానాలు విమర్శించడం మంచిది.

ఉద్యమ వ్యతిరేకులు ఉద్యమం వల్లారి నడనే ఆహారాన్ని కలుగజేస్తున్నారు. ప్రజల మనస్సులలో ఉద్యమ లక్ష్యం నాటుకుపోయిందనే సత్యాన్ని మరుగుపర్చాలని ఉబలాటపడుతూ జరుగుతున్నది. నాడు గుంటూరులో జరిగిన ఈ ఉద్యమం ప్రస్తుతం చర్చల కారణంగా కొంత వ్యవధిని కలుగజేసింది. ఈ యదార్థాన్ని కేంద్ర ప్రభుత్వం గమనించవలసి వుంది. ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న చర్చలద్వారా ఆంధ్ర ప్రజల ఆశయం నెరవేర్చుటకు కేంద్రప్రభుత్వం అవకాశం తీసుకోవాలి.

అదేమం అయినకొలదీ ప్రజలలో ఉద్యమం ఉధృతం అవుతుందేకాని చల్లారనేదు. నెలల తరబడి స్తంభించిపోయిన ప్రజా జీవితాన్ని "ప్రత్యేక రాష్ట్రం"ఏర్పాటు ప్రకటనద్వారా పునరుజ్జీవింపజేసి ఆంధ్ర ప్రజల మన్ననలను పొందవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. "పరిణత తప్పు" అన్న పరిష్కారమార్గాలేవీ ఆంధ్ర ప్రజలను సంతృప్తిపరచజాలవని కేంద్రప్రభుత్వం గమనించి కొరుతున్నాను.

పులివెందులలో సమైక్యతావాదుల సభ వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, మార్చి 6— రాష్ట్ర సమైక్యతను కాపాడడానికి ప్రచారం కొనసాగించేందుకు కమ్యూనిస్టుల మద్దతుతో వారం రోజుల క్రితం ఇక్కడ ఏర్పడిన సమైక్యతా సమితి తన మొదటి బహిరంగ సభ ఇక్కడకు 45 మైళ్ళ దూరంలో వున్న పులివెందులలో గత నాల్గవ తేదీన ఏర్పాటుచేశారు.

కడపజిల్లాకు చెందిన సమైక్యతావాదులైన కాంగ్రెసు శాసనసభ్యులను ఆ సభలో ప్రసంగించడానికి ఆహ్వానించారు. బహిరంగ సభను గురించి పెద్దఎత్తున ప్రచారం చేశారు. కాని ఆ సభను అనివార్యకారణంగా వాయిదా వేశారు. ప్రచార మంత్రితో చర్చల కోసం సమైక్యతావాదులైన శాసనసభ్యులు పార్లమెంటుసభ్యులు న్యూఢిల్లీ వెళ్ళవలసి వచ్చినందున సభను విరమించుకోవలసి వాయిదా వేసినట్టు అధికారరీత్యా తెలియచేశారు.

అయితే, సభను వాయిదా వేయడంవల్ల సమైక్యవాదులు, ప్రత్యేక రాష్ట్రవాదుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగే ప్రమాదం మాత్రం తొలగిపోయింది. ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్న వేలాది ప్రజలు గ్రామాలనుంచి పులివెందుల పట్టణానికి మొన్న చేరుకొన్నారు. బలాబలాలను తేల్చుకోవాలన్న ధోరణితో వారు వచ్చారు.

పులివెందులలో కొగడాల డిరెగింపు

పులివెందులలో సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యాన వంద కొగడాలతో నిన్న రాత్రి ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపుకు పులివెందుల పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ డి. రామకృష్ణారెడ్డి శ్రీ వై. బి. కొండారెడ్డి, ఇతర సంయుక్త కార్యాచరణ కమిటీ సభ్యులు నాయకత్వం వహించారు. "జై ఆంధ్ర", "బి. వి. తిండాబాద్" అని నినాదాలు చేశారు. ఊరేగింపువల్ల పులివెందులలో ఒక గంటసేపు రవాణా నిలిచిపోయింది.

పంజాబ్ అసెంబ్లీలో ప్రతిపక్షాల వాకౌట్

చండీఘర్, మార్చి 6— అకాలీదళ్ వాయిదా తీర్మానాన్ని స్పీకర్ అనుమతించనందుకు నిరసనగా పదిమంది సభ్యులుగల సి.పి.ఐ. మినహా మిగిలిన ప్రతిపక్షాలన్నీ నేడు పంజాబ్ విధానసభనుంచి "వాకౌట్" జరిపాయి.

ధరల పెరుగుదలకు, విద్యుత్ కొరతకు నిరసనగా ప్రదర్శన జరుపుతున్న 201 మంది మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలను అరెస్టు చేయడానికి సభనుంచి అకాలీదళ్ డిప్యూటీ లీడర్ శ్రీ అజైబ్‌సింగ్‌సాధు వాయిదా తీర్మానం ప్రవేశపెట్టబోగా స్పీకర్ విరాకరించారు.

గుంటూరు పట్టణంలో కలరా వ్యాధి

ఆరురోజులు పనిచేయడానికి పబ్లిక్ హెల్త్ ఉద్యోగుల నిర్ణయం

గుంటూరు, మార్చి 6— స్థానిక మునిసిపల్ ఉద్యోగుల కార్యాచరణ సంఘం నిన్న ఇక్కడి సమావేశపై పట్టణంలో కలరా వ్యాధివిస్తృతి దృష్ట్యా, మునిసిపల్ కమిషనరి కజ్ఞప్తి దృష్ట్యా నేటి నుంచి ఈ నెల 11 వ తేదీ వరకు పబ్లిక్ హెల్త్ ఉద్యోగులు, వాటర్‌వర్క్స్ డ్రైవర్లను స్వచ్ఛందసేవ కొరకు పనులకు హాజరుకావాలని తీర్మానించింది.

ప్రజా శ్రేయస్సు దృష్ట్యా. కలరావ్యాధి నిరోధి, నివారణకు అరు రోజులు పనులలోకి వెళ్ళాలని వారు తీర్మానించారు.

తణుకులో సి. పి. ఐ. ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తణుకు, మార్చి 6— నిన్న ఇక్కడి 700 మంది సి. పి. ఐ. కార్యకర్తలు సి. ఆర్. పి. ఐందోబస్తులో ఊరేగింపు జరిపారు. తర్వాత జరిగిన బహిరంగసభకు 500 మంది హాజరయ్యారు.

ఈ సందర్భంగా పట్టణంలో కొంత కొంత ఉద్రిక్తత ఏర్పడింది.

పోలీసులు సి. పి. ఐ. ప్రదర్శనకు అనుమతించడంద్వారా ఉద్రిక్తత కల్పించినందుకు నిరసనగా పట్టణంలో హర్తాళ్ జరిగింది.

దినవాక్యం

'రామగుండం థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం ఉత్పత్తి శక్తిని పెంచవలసిన అవశ్యకత

విద్యుచ్ఛక్తి అభివృద్ధికి ముఖ్యంగా కావలసిన బొగ్గు, జలాధారాలు ఖమ్మంజిల్లా, నల్గొండ జిల్లాలోని రామగుండం ప్రాంతంలో పుష్కలంగా వున్నాయి.

రామగుండం "ఏ" థర్మల్ పథకం మొదటి దశలో 37.5 మెగావాట్లు. "బి" థర్మల్ పథకం రెండవ దశలో 62.5 మెగావాట్ల శక్తిగల థర్మల్ సెట్లను నెలకొల్పారు.

ప్రకృతి సిద్ధంగా గోదావరి నది రామగుండానికి అడుకీలో మీటర్ల సమీపాన ప్రవహిస్తున్నది. రామగుండానికి కావలసిన నీటిసరఫరా గోదావరి నుంచి లభిస్తున్నది. రామగుండం గోదావరి బొగ్గుగనుల లోయల ప్రాంతంలో వుండబట్టి విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు కావలసిన బొగ్గు విస్తారంగా లభిస్తుంది.

రామగుండం విద్యుచ్ఛక్తి పథకాలకు అమెరికన్ పి. ఎల్. 480 రూపాయి నిధులనుంచి ధనం లభించినది.

ప్రకృతి వైపరీత్యాలవల్ల, వర్షపాతం లోపంవల్ల జల విద్యుచ్ఛక్తి పథకాలు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయలేకపోయాయి. తీవ్రమైన విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడనది.

ఈ దృష్ట్యా రాష్ట్రంలో థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాలను ఎక్కువగా నిర్మించవలసి వున్నది.

రామగుండం థర్మల్ కేంద్రాన్ని వెయ్యి మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి శక్తికి పెంచవచ్చు. ఈ థర్మల్ కేంద్రాన్ని పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలోని విద్యుచ్ఛక్తి గ్రిడ్‌కు కలపవచ్చు.

అయితే ప్రణాళిక కాలంలో "సూపర్ థర్మల్ కేంద్రం"గా రామగుండం థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని పునర్నిర్మించవచ్చు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తిపోర్టు అవసరమైన పథకాలను రూపొందించి ప్రణాళికాబద్ధమైన గిడ్డెక్కనికి ప్రారంభించవలసి వున్నది.

డి. బాపయ్య.
సివిల్ ఇంజనీరు, రింగ్‌రోడ్, గుంటూరు-4.

రాశిఫలం

7–3–1973 బుధవారం

శ్రీ వికారి ఫాల్గుణ శుద్ధ బుధవారం రేవతీ నక్షత్రం. చాలా శుభకరమయిన రోజు. ప్రారంభించిన పని విజయవంతమవుతుంది.

మేషం: విజయప్రదమయిన రోజు. ధనాదాయం తృప్తికరంగా వుంటుంది. అధికారులవల్ల పనులు నెరవేరుతాయి. సంఘంలో గౌరవం వస్తుంది. బంధువులవల్ల నుంచి విడుదల్సాహం. స్త్రీలతో కలహాలు.

వృషభం: ధనాదాయం తృప్తికరంగా వుండదు. అకస్మాత్తుగా ప్రయాణాలు తటస్థపడుతాయి. కళ్ళలో బాధలు వస్తాయి. మరుపు యెక్కువ ఉద్యోగం

'పదహారేళ్లుకలసివున్నా రెండుప్రాంతాల ప్రజల మధ్య సాన్నిహిత్యం ఏర్పడలేదు'

ఇంకా ఒకే రాష్ట్రంలో వుండాలని బలవంతపెట్టడం బాధలను పెంచగలదని ప్రధానికి శ్రీ బి. వి. స్పష్టీకరణ

ఆంధ్ర ప్రాంతంవారు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరడానికి గల కారణాలను వివరిస్తూ మెమొరాండం సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 5— కలసివుండ వలసిందిగా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ప్రజలను వత్తిడి చేయడం వారిని బాధలకు గురిచేయడం తప్ప మరొకటి కాదని ప్రత్యేకాంధ్ర ఉద్యమ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రధానమంత్రికి నేడు స్పష్టం చేశారు.

ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రాన్ని ఎందుకు కోరుతున్నారో ప్రధానమంత్రికి సవివరంగా వినతిపత్రం సమర్పిస్తూ 16 సంవత్సరాలు కలసి జీవించినా ఉభయ ప్రాంతాల ప్రజలు పరస్పర హితం కావడానికి బదులు పరస్పరం అవిశ్వాసం ద్వేషాలు పెంచుకొన్నారని శ్రీ బి. వి. పేర్కొన్నారు.

ఆంధ్రులు వారలు పడ్డారని, కనీసం ఇకనుంచైనా భవిష్యత్తును తామే దిద్దుకొనడానికి అవకాశం ఇవ్వాలని ఆ మెమొరాండంలో సూచించారు.

ఇప్పుడైనా సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో రెండు వేర్వేరు రాష్ట్రాల లక్షణాలు వున్నాయని ఆయన పేర్కొన్నారు.

ముల్కీ నిబంధనలు, పంచసూత్ర పథకం ఆంధ్రుల భయాందోళనలను ధ్రువపర్చినాయని శ్రీ బి.వి. తన మెమొరాండంలో వివరించారు.

"ముల్కీ నిబంధనలకు నగరంలో 1977వరకు మొత్తం తెలంగాణాలో 1980 వరకు నిర్ణయించిన గడువు వెంటనే చెల్లుబాటుగాని పత్రం" వంటిదని వ్యాఖ్యానించారు.

1969లో తెలంగాణా ప్రాంతం ప్రజల వత్తిడికి ప్రభుత్వం లొంగిపోవడం వలన 1957వ సంవత్సరపు ప్రభుత్వ ఉద్యోగుల పట్టంపర్తింపును పొడిగించడం జరిగిందని, అందువల్ల అటువంటి వాగ్దానాలవల్ల ఆంధ్రులకు విశ్వాసం లేకపోయిందని మెమొరాండంలో తెలియజేశారు.

తెలంగాణా వారికి అన్యాయాలు జరిగినయనం అమూర్త కల్పన అని ఆయన అరోపించారు.

హైదరాబాద్ నగరంలోని డైరెక్టరేట్స్‌లో ఎటిచేసే తెలంగాణా వారి సంఖ్య పెరిగిందని, ఉద్యోగాల విషయంలో ఆంధ్రులకు అన్యాయాలు జరిగినాయని, అన్యాయాలు రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలలోనేకాక కేంద్ర సంస్థలలో కూడా జరిగినాయని మెమొరాండంలో స్పష్టం చేశారు.

ఆంధ్రులు "తీవ్రమైన దోపిడి"కి గురైనారని విదితం చేశారు.

తెలంగాణా మిగులు నిధులు అన్నదానికి పరిమితి పది సంవత్సరాలుగా అంగీకారం కుదిరినా, మిగులు నిధులు అన్నవి శాశ్వతమైన వ్యవహారమైందని ఆయన అన్నారు.

తెలంగాణాకు ప్రత్యేక బడ్జెట్ వల్ల కూడా ఆంధ్రప్రాంతం ఆర్థికవ్యవస్థలను తీవ్రంగా దెబ్బతిన్నదని అన్నారు.

ఉద్యోగుల వివరాలు

హైదరాబాద్ నగరంలోని డైరెక్టొరేట్స్‌లో ఆంధ్ర ఎస్. జి. ఓ. ల సంఖ్య 1969 లో 6450 వుండగా ఇప్పుడు 5164 కు తగ్గిందని, అదేకాలంలో తెలంగాణా ఉద్యోగుల సంఖ్య 3109 నుంచి 6402 కు పెరిగినదని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

ఆంధ్ర, తెలంగాణాలు 2:1 నిష్పత్తిలో వ్యయాన్ని పంచుకుంటున్న "ఉమ్మడి" సంస్థలలో తెలంగాణా ఉద్యోగుల సంఖ్య, ఆంధ్ర ఉద్యోగుల సంఖ్యకంటె రెండు, మూడు రెట్లు ఎక్కువగా వున్నదని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

47 ఉమ్మడి సంస్థలలోను 35 ఉమ్మడి సంస్థలలో ఉద్యోగుల వివరాలు, గెజిటెడ్: ఆంధ్ర 284 కాగా తెలంగాణా వారు 290 మంది.

నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఆంధ్ర ప్రాంతం వారు 1146 కాగా, తెలంగాణా ప్రాంతం వారు 3104. వర్గవారగతి ఉద్యోగులలో ఆంధ్ర ప్రాంతం వారు 76 కాగా, తెలంగాణా ప్రాంతంవారు 2063.

ఉద్యోగాలు ఇవ్వడంలో హైదరాబాద్ నగరంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల విషయంలోనేకాకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలో గల సంస్థల విషయంలో కూడా ఆంధ్రులపట్ల వివక్ష చూపుతున్నట్టు ఆ మెమొరాండంలో ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వ రంగంలో 201 రూపాయలపరకు జీతం తీసుకొనే ఆంధ్ర ప్రాంతంవారి సంఖ్య 11,055 కాగా తెలంగాణా వారి సంఖ్య 13,927.

499 రూపాయలపరకు జీతం వచ్చే వారిలో ఆంధ్రప్రాంతంవారి సంఖ్య 2318 కాగా, తెలంగాణావారి సంఖ్య 3522.

హైదరాబాద్‌లో మంచినీటి కొరత

గవర్నరుకు పౌర సంక్షేమ సంఘం ప్రతినిధివర్గం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5— హైదరాబాద్ పౌర సంక్షేమ సంఘం తరపున ఒక ప్రతినిధివర్గం గవర్నర్ శ్రీ అందూభాయ్ దేశాయ్‌ని కలుసుకొని, నీటికొరతవల్ల, ఆహార ధాన్యాల పరవరా లోపాలవల్ల ప్రజలు పడుతున్న అవస్థలను వివరించింది.

తీవ్రమైన టినీకొరతవల్ల 2000 బోర్ బావులు కూడా ప్రజల ఇబ్బందులను పరిష్కరించలేవని ఈ ప్రతినిధివర్గం గవర్నర్‌తో చెప్పింది. వివిధ వాడలలోని ప్రజల అవసరాలకు తగిన రీతిలో బోర్ బావులు త్రవ్వాలని ఈ ప్రతినిధివర్గం కోరింది.

ఆహారధాన్యాల పరిస్థితిని గురించి చెబుతూ, ప్రస్తుతం ఒక్కొక్కరికి ఒక్కొక్క నెలకు నాలుగునుంచి ఆరు కిలోల బియ్యాన్ని రేషను దుకాణాలద్వారా సప్లయి చేస్తున్నారని, ఇవి సరిపోవడంలేదని, కనీసం ఐదు నెలలకు కిలోల బియ్యం, గోధుమలు కంట్రోలు ధరలకు రేషన్ దుకాణాలలో లభ్యమయ్యేట్టు చూడాలని, ఇందుకోసం తగినన్ని రేషన్ దుకాణాలను తెరవాలని ఈ ప్రతినిధివర్గం విజ్ఞప్తి చేసింది.

విద్యుచ్ఛక్తి కొరతవల్ల ప్రజలు కిరోసిన్‌దీపాలు వాడవలసి వస్తున్నదని, అయితే, కిరోసిన్ లభ్యం కావడం లేదని, కాబట్టి డీలర్లు చేస్తున్న సప్లయికి అదనంగా వివిధ వాడలలో సందారపు యూనిట్లద్వారా కిరోసిన్ సప్లయిచేసే ఏర్పాట్లు చేయాలని ఈ ప్రతినిధివర్గం కోరింది.

పెక్కు పేద కుటుంబాలు ఒక్క గదికంటే ఎక్కువలేని ఇళ్లలోను, చెట్లకింద నివసిస్తున్నారని, అటువంటి వారు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొనడానికి అనుమతించాలని, ఇప్పటికే గుడిసెలలో నివసిస్తున్నవారికి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేదాకా ఖాళీ చేయించకూడదని ఈ ప్రతినిధి వర్గం కోరింది.

గవర్నరు ప్రతినిధి వర్గం చెప్పినదంతా సావధానంగా విని ప్రజల ఇబ్బందులను తొలగించడానికి తగిన చర్య గైకొంటున్నట్టు ప్రతినిధి వర్గంతో చెప్పినట్టు తెలుస్తున్నది.

గూడూరులో లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న ఉచిత వైద్యశాల

శ్రీకాకుళంజిల్లాలో రెండు పెద్ద పరిశ్రమల మూసివేత

కరెంటు సప్లయి ఆపివేసినందువల్ల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6— కడచిన పదిరోజుల నుంచి రాష్ట్ర విద్యుత్‌బోర్డువిద్యుత్ సప్లయిని ఆపివేయడంతో శ్రీకాకుళం జిల్లాలోని గరివిడి పారిశ్రామిక వ్యవస్థకు చెందిన అదువేలమందికి పనులు పోయినట్టు ఇక్కడ అధికార వర్గాలవల్ల తెలుస్తున్నది.

కరెంటును ఎక్కువగా వాడే ఫెర్రో మాంగనీస్, ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీల మేనేజ్‌మెంట్ బకాయిలను చెల్లించనందుకు ఎలక్ట్రిసిటి బోర్డు కరెంటు సప్లయి ఆపివేసింది. అయితే, అభిజ్ఞవర్గాల సమాచారం ప్రకారం ఎలక్ట్రిసిటి బోర్డు విధించే భారీ విపాదగ్రస్తమే వుండని, ప్రస్తుతం కేసు నడుస్తున్నట్టు తెలుస్తున్నది.

వాత బకాయిల క్రింద రెండులక్షల రూపాయలేగాక ప్రతినెల ఆ రెండు కంపెనీలు పారిశ్రామికపై బిల్లులు చెల్లిస్తున్నాయి. ఇలా చెల్లించవలసిన మొత్తంపై అభిప్రాయ భేదాలు ఏర్పడిన్నాయి.

కరెంటు సప్లయిని ఆపివేయడానికి నిరాకరిస్తూ బోర్డుచైర్మన్ ఉత్తర్వులిచేసిన ఉన్నతాధికారులు ఖాతరు చేయకుండా కనెక్షన్ తీసివేయాలని ఉత్తర్వులిచ్చారు. అందువల్ల కడచిన పదిరోజులనుంచి ఆ రెండు పరిశ్రమలు మూతపడివున్నాయి.

కొత్తగూడెంలో యువకునిఆత్మహత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, మార్చి 6— స్థానిక మైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో అభరు సంవత్సరం చదువుతున్న అప్పలదాసు అనే విద్యార్థి, అయిదవతేదీ సాయంత్రం తన హాస్టల్ గదిలో ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని వయస్సు 22 సంవత్సరాలు.

ఇతను తమిళనాడులోని సేలంకు చెందిన వాడని, ఇతని తండ్రి సేలం జైలులో చీఫ్ వార్డెన్‌గా పని చేస్తున్నాడని పేర్కొన బడింది.

కొత్తగూడెం పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వెంకటేశ్వరరావు, సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. జోసెఫ్ సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

కేరళలో వచ్చే ఏప్రిల్‌లో జరగవలసిన పంచాయతీ ఎన్నికలు మే నెలకు వాయిదా పడినట్టు కోజికోడ్ వార్త.

తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆదాయం

ఆంధ్రోద్యమం వల్ల పెద్దగా తగ్గలేదట

తిరుపతి, మార్చి 6— నవంబరు నెలలో ఆంధ్రోద్యమం ప్రారంభమైనప్పటి నుంచి తిరుమలకి ప్రయాణ సౌకర్యాలు సక్రమంగా లేవు. అయినప్పటికి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఆదాయం పెద్దగా తగ్గలేదు.

1971 నవంబరు నుంచి 1972 జనవరి వరకు రు 78,77,080 ల ఆదాయం రాగా, 1972 నవంబరు నుంచి 1973 జనవరివరకు రు 75,44,630 లు ఆదాయం వచ్చింది.

కాని యాత్రికుల సంఖ్య మాత్రం గత ఏడాది అదే కాలంలోకన్నా, ఈ సారి బాగ తగ్గిపోయింది. గత ఏడాది ఆ కాలంలో ఆరు లక్షల 15 వేలమంది యాత్రికులు రాగా, ఈ ఏడు అదే కాలంలో మూడు లక్షల, 23 వేలమంది యాత్రికులు వచ్చారు.

రైల్వే పరిపాలనలో అవినీతి, అసమర్థత

తరచు చార్జీల పెంపుదలకు కారణమని లోకసభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 6— రైల్వే పరిపాలనలో అవినీతి, అసమర్థతలవల్ల పదుకుల, ప్రయాణికుల చార్జీలను తరచు పెంచడానికి దారి తీస్తున్నదని నేడు రాజ్యసభలో సభ్యులు విమర్శించారు.

రైల్వే బడ్జెట్టుపై రెండవరోజు నేడు కూడా చర్చ కొనసాగింది.

సౌకర్యాలు పెంచకుండా మూడవ తరగతి ప్రయాణీకుల చార్జీలు పెంచడాన్ని పలువురు సభ్యులు విమర్శించారు. ఆ పెంపుదలను ఉపసంహరించుకోవాలని కోరారు.

స్వతంత్ర పక్ష సభ్యుడు శ్రీ ఎం. రత్నస్వామి మాట్లాడుతూ, రైల్వేలలో నేరాలు కూడా ఎక్కువయ్యాయని విమర్శించారు. గత సంవత్సరం 110 హత్యలు, 118 లూటీలు జరిగాయని చెప్పారు.

జనరల్ రెవిన్యూకు రైల్వే నిధులు చెల్లించవద్దని, ఆ మొత్తాన్ని ప్రయాణీకులకు, రైల్వే ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించడానికి ఉపయోగించాలని ఆయన చెప్పారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. ఎల్. మాలి మాట్లాడుతూ, రాజస్థాన్‌లో ఇంకా రైలు మార్గాలను వేయాలని కోరారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ మనోరాజ్ రాయ్ మాట్లాడుతూ, రైల్వే అధికారుల కార్మిక వ్యతిరేక వైఖరిని విమర్శించారు. కార్మికులకు బోనస్ చెల్లించాలన్నారు.

ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చిస్తారని ఆయన చెప్పడం జరిగింది.

రైల్వే ఆస్తి విధ్వంసానికి పాల్పడిన వారిని మరింత కఠినంగా శిక్షించడానికి 1990 రైల్వేల చట్టాన్ని సవరించాలని సంకల్పించినట్టు ఉపమంత్రి శ్రీ భాషీబురేష్ చెప్పారు.

రైల్వేలకు ప్రత్యేక రక్షకదళం

ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించనున్నట్టు శ్రీ మిశ్రా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 6— రైల్వే ఆస్తిని ఎలా కాపాడాలన్న అంశం పరిశీలించడానికి ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటుచేస్తున్నట్టు రైల్వే మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా నేడు లోకసభలో చెప్పారు.

రైల్వే ఆస్తి విధ్వంసానికి పాల్పడిన వారిని మరింత కఠినంగా శిక్షించడానికి 1990 రైల్వేల చట్టాన్ని సవరించాలని సంకల్పించినట్టు ఉపమంత్రి శ్రీ భాషీబురేష్ చెప్పారు.

జంటనగరాలలో కొన్ని రూట్లలో బస్సులు రద్దు

ఆర్. టి. సి. అధికారుల వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6-కడచిన మూడు రోజులుగా సిటీ రూట్లలో కొన్ని బస్సులను రద్దు చేసినట్టు అంగీకరిస్తూ, అయితే డీసెల్ నూనెకు తీవ్రమైన కొరత ఏర్పడిన కారణంగా వాటిని రద్దు చేయడం జరగలేదని ఆర్. టి. సి. అధికారులు నేడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ట్రాఫిక్ కారణంగా, హైస్పీడ్ డీసెల్ ఆయిల్ వాడకంలో పొదుపు చర్యల దృష్ట్యా కడచిన మూడు రోజులనుంచి పొదుపుకాని తరువాత కొన్ని బస్సులను రద్దు చేయడం జరిగినట్టు ఆ ప్రకటనలో అంగీకరించారు.

నెల మొదటివారంలో జంటనగరాలలో పాసింజర్ల రద్దీ ఎక్కువగా వుండడం అనేది సాధారణ అంశమే అని, బస్‌స్టాపులవద్ద కొంత తడబాటు వేచి వుండకుండా చేయడం అనేవి ఈ కాలంలో సాధ్యం కాని పని అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఎరువుల కొరతకు కారణాలు

దిగుమతులు, దేశంలో ఉత్పత్తి తగినంత లేకపోవడమేనని ఫాక్ట్ సంస్థ అధికారి వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6— ప్రస్తుతం ఎరువుల కొరత ఏర్పడడానికి దేశంలో ఉత్పత్తులు తగినంతగా లేకపోవడం, చేసుకొంటున్న దిగుమతులు చాలకపోవడమే ప్రధాన కారణం.

తిరువాన్కూర్‌లోని ఎరువులు, రసాయన పదార్థాల ఉత్పత్తి సంస్థకు చెందిన ఏరియా మేనేజర్ శ్రీ టి. టి. థామస్ ఐదిలీ అయి కొచ్చిన్ వెడుతున్న సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ అలా అన్నారు.

వినియోగదారుల సంక్షేమం, ప్రయోజనాలేగాక దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా వ్యాపారంలో క్రమశిక్షణ అవసరమని ఆయన వ్యాపారస్థులకు విజ్ఞప్తి చేశారు.

రానున్న మూడు సంవత్సరాలలో దేశంలో ఎరువులు ఇకోధికంగా లభ్యమవుతాయని ఆయన అన్నారు.

ఇప్పుడున్న కొరత తాత్కాలికమైనదనీ, కొచ్చిన్ ఫ్యాక్టరీ నిర్మాణంలో ఒకటి, రెండు దశలు పూర్తికావడంతోను, ఆ ఫ్యాక్టరీ 'ఫాక్ట్' యాజమాన్యం క్రిందకు రావడంతో దక్షిణాదిలో ఎరువుల కొరత పూర్తిగా తీరే అవకాశం కలదని శ్రీ థామస్ తెలియజేశారు.

కర్మాగారం పూర్తికావడంతో 15 లక్షల టన్నుల మేరకు నత్రజని, నాలుగు లక్షల 25 వేల టన్నుల పి. 205 ఎరువులు 1974-75 నాటికి దక్షిణాది రాష్ట్రాలలో లభిస్తాయని అన్నారు.

పొరుగు రాష్ట్రాలకు ఎరువులను తరలించే అవకాశం కలదని, అప్పుడు కూడా ప్రస్తుత వినియోగ అవసరాలకు తగినంతగా నాకు వుంటుందని వివరించారు.

అవసరాల పెరుగుదలతో అదనపు ఉత్పత్తి అవసరమవుతుందని అన్నారు.

ఫాక్ట్‌సంస్థ 25 శాతం నత్రజని ఎరువులు రెండు లక్షల టన్నుల మేరకు ఆంధ్రప్రదేశ్‌కు సప్లయిచేసినట్టు ప్రకటించారు.

ఇటీవల కొద్ది సంవత్సరాలలో లక్ష టన్నుల ఎరువులను ఆంధ్రప్రదేశ్‌కు సప్లయి చేస్తున్నట్టు శ్రీ థామస్ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడినప్రాంతాల అభివృద్ధికి ఫాక్ట్ సంస్థ సకాలంలో ఎరువులు సప్లయి చేయడమేగాక గ్రామస్థాయివరకు సరవరా అందడానికిగాను సమర్థవంతమైన పంపిణీ వ్యవస్థను నెలకొల్పడం ద్వారా ప్రత్యేక చర్యలు గైకొన్నది.

విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ డీలర్లు, బ్లాక్‌మార్కెట్ వ్యాపారంచేస్తున్నారన్న వాదనను ఖండించారు. కొందరు డీలర్లకు మాత్రమే కంపెనీ ప్రాధాన్యత నిస్తున్నట్టు వచ్చిన ఆరోపణనుకూడా ఖండించారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ తమిళనాడు, కేరళలోవలె గాక ఆంధ్రప్రదేశ్‌లో సహకారరంగం అభివృద్ధిచెంద లేదని, అభివృద్ధి చెందితేనేగాని తమ కంపెనీ ఎరువుల పంపిణీకి సహకార రంగాన్ని పంపిణీకి వాడడం సాధ్యంకాదని శ్రీ థామస్ తెలియజేశారు.

రాయలసీమలో స్పీకర్ శ్రీ రంగారెడ్డి పర్యటన

హైదరాబాద్, మార్చి 6—రాష్ట్రఅసెంబ్లీ స్పీకర్ శ్రీపి. రంగారెడ్డి, డిప్యూటీ స్పీకర్ శ్రీ సి. జగన్నాథరావు నేటినుంచి 11 వ తేదీవరకు రాయలసీమ, పరిసర జిల్లాలలోను పర్యటించి, ఆయా ప్రాంతాలలోని కరవు పరిస్థితులను, సహాయ కార్యక్రమాల అమలుద్వారా సాధించిన ప్రగతిని పరిశీలించడానికి బయలుదేరి వెళ్ళారు.

వారు ఉభయులు ఈ అరురోజుల పర్యటనలో కర్నూలు అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, కడప మహబూబ్‌నగర్ జిల్లాలను సందర్శిస్తారు.

ఈ పర్యటనలో వారు ఆయా ప్రాంతాలలోని అభివృద్ధి పనులను కలుసుకొని వారితో అక్కడి వాతావరణ పరిస్థితులు అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చిస్తారని స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి తెలియజేశారు.

కన్నాయిగూడెం పంచాయతీ అధ్యక్షుని అరెస్టు

భద్రాచలం, మార్చి 6—గొల్లగూడెంకు చెందిన జంగిరి రామయ్య మరణానికి సంబంధించిన కేసులో పోలీసులు కన్నాయిగూడెం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి. సత్యనారాయణరాజును, మరి ఐదుమందిని అరెస్టుచేసి, 15 రోజులపాటు జ్యుడిషియల్ కస్టడీలో వుంచారు.

పోలీసుల కథనం ప్రకారం మరణించిన శ్రీ రామయ్యను, మరి ముగ్గురిని ఒక గ్రూపువారు తీవ్రంగా కొట్టడంవల్ల గాయాలతో శ్రీ రామయ్య మరణించాడని తెలుస్తున్నది. డి. ఎస్. పి. శ్రీ మాత్యంరెడ్డి స్వయంగా దర్యాప్తు చేస్తున్నారు.

స్థానిక విద్యార్థి నాయకుని ప్రకటన

భద్రాచలం, మార్చి 6—భద్రాచలాన్ని ఆంధ్రలో భాగంగా ప్రకటించినందువల్ల, తెలంగాణా ప్రాంతంతోపాటుగా నిర్వహించవలసిన పరీక్షలకు హాజరుకావడానికి విద్యార్థులు విరాకరిస్తున్నారని, ఆంధ్రలోని మిగిలిన ప్రాంతాలతో పాటు ఎటువంటి పరిణామాలైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నారని స్థానిక జూనియర్ కాలేజి విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ వెంకటరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఒరిస్సా రాజకీయాలు

"అసెంబ్లీలో ప్రగతి పార్టీ మెజారిటీ సుస్థిరంకాదు"

కేంద్రానికి గవర్నర్ శ్రీ బి. డి. జెట్టి నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 6— ఒరిస్సా అసెంబ్లీలో తమకు మెజారిటీ కలదని ప్రతిపక్షమైన ప్రగతి లెజిస్లేచర్ పార్టీ చెప్పినప్పటికీ, ఆ మెజారిటీ సుస్థిరమని గ్యారంటీ ఏమీలేదని ఒరిస్సా గవర్నర్ చెప్పారు.

ఒరిస్సాలో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టాలని సిఫారసు చేస్తూ పంపిన నివేదికలో మంత్రివర్గం ఏర్పాటుకు శ్రీ బిజూ పట్నాయక్‌ను అనుమతించిన పక్షంలో అది ఎక్కువ కాలం మనగలకపోవచ్చునని గవర్నర్ పేర్కొన్నారు.

వివిధ రాజకీయ సిద్ధాంతాలుగల వివిధ పార్టీలతో ఏర్పడిన ప్రగతిపార్టీ సుస్థిరంగా వుండేదికాదని, సదుపాయాలు లభించనిపక్షంలో చాలామంది సభ్యులు పార్టీలు మార్చడానికి ప్రయత్నించివుండేవారని శ్రీ బి. డి. జెట్టి తన నివేదికలో పేర్కొన్నారు.

ఒరిస్సా అసెంబ్లీని రద్దు చేయాలని సిఫారసు చేస్తూ గవర్నర్ పంపిన నివేదికను హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ వేటి నాయంత్రం లోకసభకు సమర్పించారు.

'ఉస్మానియా పరీక్షలు వాయిదా వేయాలి"

తెలంగాణా విద్యార్థి సమితి ప్రతినిధుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6 — మార్చి-ఏప్రిల్ మాసాలలో నిర్వహించనున్న పబ్లిక్ పరీక్షలను వాయిదా వేయాలని ఉస్మానియా యూనివర్సిటీని కోరుతూ, నిన్న ఇక్కడ జరిగిన తెలంగాణా విద్యార్థి సమితి ప్రతినిధుల సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశానికి శ్రీ జలీల్ పాషా అధ్యక్షత వహించారు

డిగ్రీ పరీక్షలకు సంబంధించిన రెండవ పార్టు సిలబస్, ప్రాక్టికల్స్ ఇంకా పూర్తి కాలేదని, కరోసిన్, విద్యుత్ కొరతవల్ల విద్యార్థులు రాత్రి సమయాలలో చదువుకొనలేకపోతున్నారని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

'విద్యుచ్ఛక్తికోతనుంచి రోడ్డు రవాణా కంపెనీలను మినహాయించాలి'

ప్రభుత్వానికి సంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 5—విద్యుత్ కొరతవల్ల రోడ్డు రవాణా సర్వీసు సంస్థలు అనేక ఇబ్బందులకు గురౌతున్నాయని ఆ సంఘ అధ్యక్షుడు శ్రీ జె. సౌమిత్రి ఒక ప్రకటనలో తెలియజేశారు.

అందువల్ల రోడ్డు రవాణా కంపెనీలను అందుకు సంబంధించిన పర్యుషాపులను విద్యుత్ కోతనుంచి మినహాయించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

కేంద్ర యూనివర్సిటీల అధ్యాపకుల ప్రమోషన్స్

టీచర్స్ అసంతృప్తి గురించి తెలియదని లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 6— కేంద్రం యూనివర్సిటీలలోని అధ్యాపకుల ప్రమోషన్ పథకాన్ని అమలుజరుపుతున్న తీరువల్ల అధ్యాపకులు అసంతృప్తి చెందుతున్న విషయం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు తెలియదని విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్‌హసన్ నిన్న లోకసభలో చెప్పారు.

జాతీయపొదుపు ఉద్యమానికి 5 కోట్లు మదుపు

రాష్ట్ర సలహాసంఘ సమావేశంలో శ్రీ సిన్హా వెల్లడి

హైదరాబాద్, మార్చి 6— జాతీయ పొదుపు ఉద్యమం రాష్ట్ర సలహా సంఘ సభ్యులు, రిజిస్ట్రేషన్ శాఖ సభ్యులు శ్రీ ఎస్. కె. సిన్హా అధ్యక్షతన ఇక్కడ సమావేశమై పోస్టల్ సేవింగ్ స్కీమ్ గురించి చర్చించారు.

5 కోట్ల రూపాయలు వసూలు చేసి ఆ మొత్తాన్ని జాతీయ పొదుపు ఉద్యమానికి మదుపు పెట్టినట్టు సమావేశ అధ్యక్షుడు సలహా సంఘ సభ్యులకు తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పోస్టల్ సేవింగ్ స్కీమ్ బాగా అమలు జరిగిందని దానిని మరింత తీవ్రతరం చేయడానికి తగువర్యలు తీసుకోవడం అవసరం అని ఆయన చెప్పారు.

పోస్టల్ సేవింగ్స్ స్కీమ్ క్రింద కొనసాగుతున్న డబ్బు వసూళ్ళను ఇతోధికంగా పెంచడానికై మరికొందరు ఏజెంట్లను నియమించవలసిన అవసరం వున్నట్టు సమావేశ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి నిరుద్యోగులుగా వున్న చదువుకొన్న యువకులను నియోగించాలని వారు సూచించారు.

విజయవాడలో పికెటింగ్ కొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 6— స్థానిక సెంట్రల్ ఎక్సయిజు కార్యాలయం, ఇన్‌కమ్‌టాక్సు, భారతఆహార సంస్థ, ఇండియన్ ఎయిర్‌లైన్స్, లేబర్ ఆఫీసు, నేషనల్ శాంపిల్ సర్వే కార్యాలయం వద్ద నేడు జై ఆంధ్ర నినాదాలు చేస్తూ వందమంది ప్రత్యేకాంధ్ర కార్యకర్తలు కార్యాలయాల్లో ప్రవేశించి అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను బయటకు రావలసినదిగా కోరగా వారిలో కొంతమంది వచ్చివేశారు.

పికెటింగ్ విజయవాడ సిటీ యువజన కాంగ్రెస్ ఆర్గనైజర్ శ్రీ బి. ఇంద్రమోహన్‌రెడ్డి, విద్యార్థి కార్యాచరణ సమితి ఉపాధ్యక్షులు శ్రీ సి.హెచ్. కమలాకరరావు, డ్రైవర్ శ్రీ కె. సురేష్, కాకాని బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అలపాటి శివాజి ప్రభృతులు అధ్వర్యాన నేడు పికెటింగ్ జరిగింది.

ఈ సందర్భంలో 15 మంది పికెటర్లను పోలీసులు అరెస్టుచేశారు.

శ్రీ కె. ప్రసాదరావు అరెస్టు

విద్యార్థి కార్యాచరణ సమితి కార్యాచరిక అధ్యక్షులు శ్రీ కె. ప్రసాదరావును నేటి ఉదయం ఆదుర్గంటలకు ఆతని ఇంటి వద్ద పోలీసులు అరెస్టుచేసి తీసుకువెళ్ళారని అయనను ఎందుకు అరెస్టు చేశారో, ఎక్కడ వుంచారో తెలియచేయకపోవడం శోచనీయమని విజయవాడ సిటీ యువజన కాంగ్రెస్ ఆర్గనైజరు విద్యార్థి కార్యాచరణ సమితి ఉపాధ్యక్షులు ఒక ప్రకటనలో తెలియచేశారు.

నాల్గవ తరగతి సిబ్బంది పనిలో చేరిక

స్థానిక ప్రభుత్వ అనుమతికి చెందిన నాల్గవ తరగతి సిబ్బంది 23 మంది. ఒక మూడవ తరగతికి చెందిన గుమాస్తా ఈ నెల 1వ తేదీ నుంచి సమ్మె విరమించి పనిలో చేరారు.

ప్రభుత్వ అనుమతిలో మొత్తం 135 మంది ఎస్.జి.ఓ.లు సమ్మె చేస్తున్నారు. వారిలో 23 మంది మాత్రమే పనిలోచేరారు.

యస్.ఆర్. అర్. సి. వి. ఆర్. కళాశాల విద్యార్థుల పికెటింగ్

ఎస్. ఆర్. అర్. సి. వి. ఆర్. కళాశాల విద్యార్థులు చైర్మన్ మోహన్‌కుమార్ అధ్యర్యాన 60 మంది సేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు ఆఫీసువద్ద, పవర్ ఆఫీసు వద్ద పికెటింగ్ చేశారు. అనంతరం ఉద్యోగులు కార్యాలయాలనుంచి బయటకువచ్చివేశారు.

ఈ నెల పదవతేదీ వరకు కార్యాలయాలను మూసివేసినట్టు డివిజనల్ ఇంజనీర్ ప్రకటించారని పికెటింగ్ చేసిన కార్యకర్తలు తెలియచేశారు.

"మీ భవిష్యత్తులో ఉంది అదృష్టం"

ఎందుకుండరాదు? ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్ఫేర్ ఫండ్ రాఫిల్ తాలూకు ప్రతీ రూపాయిటిక్కెట్టుకీ, అయిదు లక్షలరూపాయలు బృహత్తర ప్రథమ బహుమతి గెలుచుకునే సదవకాశంఉంది. సొమ్ముచేసుకోడానికి మీకున్న అవకాశంవల్ల, రాష్ట్రంలో పోలీసు జవాన్లకుటుంబాలకు సహాయపడినట్టుకూడా ఉంటుంది

తటస్థ ప్రాంతంగా ఆగ్నేయ ఆసియా

మలేసియా ప్రతిపాదనకు కౌలాలంపూర్‌లో రాష్ట్రపతి గిరి హర్షం

కౌలాలంపూర్, మార్చి 5— అగ్నేయ ఆసియాను ఏ దేశం పెత్తనంలేకుండా తటస్థంగా వుంచాలన్న మలేసియా ప్రతిపాదన పట్ల ప్రెసిడెంట్ గిరి నేడు హర్షం ప్రకటించారు.

"మన ప్రాంతంలో శాంతి సుస్థిరతలను నెలకొల్పాలన్న లక్ష్యం మీతోబాటు మాకు కూడా సమానంగా వుంది. విదేశాలపట్ల కట్టే ఉద్రిక్తత, పోరాటాలు తొలగిపోయి స్వేచ్ఛ లభించాలని మేము కూడా భావిస్తున్నాము". అని శ్రీ గిరి వివరించారు.

మలేసియా రాజు డి-పెర్టువాన్ అగాంగ్ తన గౌరవార్థం ఇచ్చిన విందులో మాట్లాడుతూ "ఈ సందర్భంలో ఆగ్నేయ ఆసియాలో శాంతి, స్వేచ్ఛ, తటస్థ వైఖరి వుండాలన్న విధానాన్ని మేము ఆమోదిస్తాము.

"సమానత, ఒకరి సార్వభౌమత్వాన్ని మరొకరు గౌరవించడం, ప్రాదేశిక సమగ్రత, ఒకరి సమస్యలలో మరొకరు కలుగజేసుకోక పోవడం అన్న దృఢమైన ప్రాతిపదికపై మన రెండు దేశాల చర్య సహకారం ఆధారపడి వుంటుంది.

"ఆసియా దేశాలు వెనుకకుడి వుండబోవని ప్రాచీన సంస్కృతి పారంపర్యం ఉమ్మడి లక్ష్యం ప్రాతిపదికపై పటిష్టమైన సన్నిహిత సహకారం పైపుగా త్వరితగతిని పురోగమింపతగినదని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము" అని శ్రీ గిరి అన్నారు.

ఇండియా, మలేసియాలు చక్కని పొరుగు దేశాలు, "మిత్ర" దేశాలుగా అభివర్ణిస్తూ వర్తమాన భవిష్యదవసరాలకు అనుగుణంగా శతాబ్దాల తరబడి రెండుదేశాల మధ్యగల మైత్రీబంధాలను పటిష్ఠంచేసి కొంటున్నాయని అన్నారు.

ఢాకాలో భారత హైకమిషన్‌కు రక్షణ

బ్లాక్ డిసెంబర్ సంస్థ బెదరింపువల్ల

ఢాకా, మార్చి 5— ఇక్కడ భారత హైకమిషనర్ శ్రీ సుబిమలీదత్‌ను హత్య చేయగలమని బ్లాక్ డిసెంబర్ సంస్థ బెదరించిన పలితంగా భారత హైకమిషన్ కార్యాలయంలోను, నివాస ప్రదేశాల తర్యలను కట్టుదిట్టంచేశారు.

"ఇంతకాలంనుంచి మిమ్మల్ని వదిలివేశాము. ఇకవదిలం. మీదువదిలోవలసిందే" అని అచ్చువేయబడిన కరపత్రం వెనుక బెంగాలి, ఉర్దూ భాషలలో వ్రాశారు.

బంగ్లాదేశ్‌లో నిషేధింపబడిన పార్టీలలో మస్లింలీగ్ ఒకటి. దానికి సంబంధించిన వారు రహస్యంగా కరపత్రాన్ని పంచిపెట్టినట్టు తెలుస్తున్నది.

హైకమిషనర్‌ను, ఆయన డిప్యూటీని, మరి కొందరిని బంపివేయగలమని బెదరిస్తూ ఆకాశరామన్న ఉత్తరాలు రావడం కొత్త ఏమీ కాదని, బంగ్లాదేశ్ విముక్తిచెందినప్పటి నుంచి తరచుగా ఇటువంటివి వస్తూనే వున్నాయని భారత హైకమిషన్ వర్గాలు పేర్కొన్నాయి.

భూటాన్ నుంచి దౌత్యోద్యోగుల భౌతిక దేహాల తరలింపు

కయిరో, మార్చి 5— శుక్రవారం నాడు బ్లాక్ సెప్టెంబరు సంస్థకు చెందిన పాలస్తీనా కమాండోలు బంధించిన ఇద్దరు అమెరికన్ దౌత్యాధికారులు, బెల్జియన్ రాయబార కార్యాలయం ఉద్యోగి శవాలను భూటాన్‌నుంచి విమానంలో పంపివేశారు.

శ్రీ పి. వి. రాజమన్నార్‌కు పితృ వియోగం

మద్రాసు, మార్చి 6— మైసూర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ పి. వెంకటరమణారావునాయుడు నిన్న సాయంత్రం తనకుమారుడు స్వస్థానంలో మరణించారు.

ఆయన వయస్సు 94 సంవత్సరాలు.

మద్రాసు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ పి. వి. రాజమన్నార్ ఆయన కుమారుడు.

డాక్టర్ వెంకటరమణారావునాయుడుకు మైసూర్ మహారాజా "రాజధిర్మప్రవీణ" అన్న బిరుదునిచ్చారు.

'జైఆంధ్ర పార్టీకి మద్దతు ఇవ్వండి'

ప్రజా సంఘం కార్యవర్గం విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 5— అచ్చితమైన అభిప్రాయాలు, నిర్ణయాలు తీసుకోకుండా ఊసరవెల్లివలె రంగులు మారుస్తున్న నాయకులతో విసిగి విరక్తం చెందకుండా విజయవాడకు చెందిన మేధావివర్గం కొత్తగా 'జై ఆంధ్ర పార్టీ'ని ఏర్పాటుచేయాలని తలపెట్టారని, ఆంధ్రలోని 12 జిల్లాలకు చెందిన ముక్కోటి ప్రజలు తమ అండదండలను, సహకారాన్ని అందివ్వవలసిందిగా ఆంధ్రప్రజా సంఘం కార్యవర్గం నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

కడచిన 16 సంవత్సరాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని నాయకులవల్ల ఆంధ్ర ప్రజలకు జరిగిన అన్యాయాలను దృష్టిలో వుంచుకొని, తిరిగి అవి పునరావృత్తం కావుండా ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా వుంచుకొని ముక్కోటి ఆంధ్రుల అభివృద్ధికోసం త్రికరణశుద్ధిగా పనిచేయుటకై ఏర్పడలోయే జై ఆంధ్ర పార్టీకి ప్రజల మద్దతు ఇవ్వాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఆంధ్ర టీచర్స్ కార్యాచరణ సంఘం అత్యవసర సమావేశం

మార్చి 10వ తేదీన విజయవాడలో ఏర్పాటు

విజయవాడ, మార్చి 5— ఆంధ్ర టీచర్స్ కార్యాచరణ సంఘం అత్యవసర సమావేశం మార్చి 10వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు విజయవాడలోని కాకాని టీచర్స్ గిల్డుహోమ్‌నందు జరుగుతుందని, సభ్యులు, ఆంధ్రప్రాంతానికి చెందిన ఉపాధ్యాయ శాసనసంపత్తి సభ్యులు తప్పక హాజరు కావాలని కోరుతూ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ప్రభాకరరావు ఒక ప్రకటన చేశారు.

వీరాలలో కళాకారులచే పెద్ద ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వీరాల, మార్చి 5— దాదాపు మూడువేల మంది కళాకారులు, స్త్రీలు బాలబాలురు, భారతమాత, రుద్రమదేవి, శివాజీ, ఆంధ్ర రత్న, లాల్‌బహదూర్ మొదలైన చారిత్రక వ్యక్తుల, నాయకుల వేషాలు ధరించి, ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ ఇక్కడి బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు.

ఎన్. జి. ఓ.ల సభ

తరువాత ఎన్. జి. ఓలు, శ్రీ వి. ఎల్. నరసింహం అధ్యక్షతన ఒక బహిరంగసభ జరిపారు.

రాష్ట్ర ఎన్. జి ఓ సంఘం అధ్యక్షుడు శ్రీ వెలగొండియ్య ప్రసంగిస్తూ, రాష్ట్ర విభజన తరువాతే ఎన్. జి. ఓలు విధులకు హాజరవుతారని చెప్పారు. వివిధనాయకులుపరస్పర విరుద్ధంగా చేస్తున్న ప్రకటనలను గర్హిస్తూ, ఈ ప్రత్యేక సమయంలో ఐకమత్యంగా వీలఁడాలని ఆయన వారికి విజ్ఞప్తిచేశారు. శ్రీయుతులు కృష్ణ, పి. జయరావు ప్రసంగించారు.

"రాష్ట్ర విభజనవల్ల కొత్త చిక్కులు ఏర్పడే ప్రమాదం లేదు"

ప్రధానితో చర్చల సందర్భంలో శ్రీ బి. వి. సుబ్బారెడ్డి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 5— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో ప్రత్యేకాంధ్రోద్యమ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు జరిపిన చర్చల సందర్భంలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజలు విడిపోవాలని కోరుతున్నందున రాష్ట్ర విభజన జరపడంలో కొత్త చిక్కులు ఏమీ వుండబోవని ఆమెతో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోను, తదితర రాష్ట్రాలలోను ఏర్పడగల సమస్యల గురించి ఆలోచించవలసిందిగా ప్రధానిమంత్రి ఆయనను కోరారు.

ఆంధ్ర ప్రాంతంలో పరిణామాలను మద్రాసు నగరంలోని ఆంధ్రులకు తెలియజెప్పడానికే తాను మద్రాసు వెళ్ళినట్టు శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

తాను, ఇతర కాంగ్రెసువాదులు హింసా విధానాన్ని ఖండించినట్టు ఆయన ప్రధాన మంత్రితో అన్నారు.

ఇప్పుడు ఉద్యమం ప్రశాంతంగా వుంది. కనుక ప్రజల కోర్కెలను నెరవేర్చడానికి ఈ అవకాశాన్ని జారవిడుచుకోనరాదని అన్నారు.

తమ వైఖరిని మార్చుకొనే ప్రశ్నలేదని కొందరు విలేకరులకు శ్రీ బి. వి. వివరించారు.

శ్రీ చవాన్‌తో ఆయన, మరికొందరు చర్చలు జరపడానికి వచ్చినపుడు, క్రమశిక్షణాబద్ధులైన కాంగ్రెసువాదులుగా తాము శ్రీమతి ఇందిర మధ్యవర్తిత్వానికి కట్టుబడి వుంటామని చెప్పారు. అయితే ప్రజలకు ఆమోదయోగ్యం కాకపోతే మంత్రి పదవులకు రాజీనామా ఇవ్వగలమనికూడా చెప్పారు.

ప్రధానమంత్రి పంచసూత్ర పథకాన్ని ప్రజలు తిరస్కరించినదుపరాతనే మంత్రులు రాజీనామా చేశారు.

శ్రీ రఘురామయ్యతో చర్చలు

ప్రధానితో చర్చల తరువాత శ్రీ సుబ్బారెడ్డి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్యను కలుసుకొన్నారు.

ఢిల్లీ నుంచి "ఆంధ్ర జ్యోతి" ప్రతినిధి ఇలా వ్రాస్తున్నారు:

ఆంధ్రలో ఉద్యమం ప్రజాఉద్యమమని, పెక్కు నెలలుగా తమ వియోజక వర్గాల సందర్శించినవారి మాటలను విశ్వసించవలసిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు పార్టీకి దెబ్బ

ప్రత్యేక రాష్ట్రం విషయంలో ఎట్టి జాప్యం జరిగిన ఆంధ్రలో కాంగ్రెసు పార్టీ తుడిచిపెట్టుకొనిపోగలదని శ్రీ బి. వి. హెచ్చరించారు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడినా దాని రాజధానికి స్థలనిర్ణయం, నదీజలాల పంపిణీ, ఉద్యోగుల పంపిణీవంటి పెక్కు సమస్యలు తలెత్తగలవని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు. అయితే ఈ సమస్యలన్నింటినీ తాము సంతృప్తికరంగా పరిష్కరించుకొనగలమని శ్రీ సుబ్బారెడ్డి బదులు చెప్పారు.

రాయలసీమ, కోస్తా జిల్లాల మధ్య వివాదం

రాయలసీమ, కోస్తా జిల్లాల మధ్య వివాదాన్ని రెచ్చగొట్టడానికి కొంతమంది యత్నించడాన్ని శ్రీ బి. వి. గర్హించారు.

ఆందోళనకు ఆర్థిక సహాయం ఎవరు చేస్తున్నారు ?

ఆందోళనకు ఆర్థిక సహాయం ఎవరు చేస్తున్నారు? అని శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని ప్రధాని ప్రశ్నించగా ప్రజలనుంచి విరాళాలు సేకరిస్తున్నామని, సమ్మె చేస్తున్న ప్రభుత్వోద్యోగులకు సహాయం చేస్తున్నామని శ్రీ బి. వి. సమాధానం చెప్పారు.

ఈ ఆందోళనకు ఏ పార్టీ లేదా సంస్థ సహాయం చేయడంలేదని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కు సవతి తల్లి ఆంధ్రులే దేశంలో విజ్ఞతగలదని శ్రీమతి గాంధి పేర్కొనగా ప్రతి సమస్యకు దాని మంచిచెడ్డలను దృష్టిలో వుంచుకొని పరిశీలించాలని శ్రీ బి. వి. చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో తప్ప దేశంలో మరే రాష్ట్రంలోను రెండు ప్రాంతాలవారు విభజన కోరడంలేదని శ్రీ బి.వి. చెప్పారు.

ప్రధానిపట్ల అగౌరవం చూపుతున్నారన్న ఆరోపణను తాపులేదని ఆయన అన్నారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రధాని ఎట్టి విధానాన్ని అవలంబించేదీ స్పష్టంగా తెలియరావడంలేదు.

రెండు స్పానిష్ విమానాల ఢీ

63 మంది దుర్మరణం

నాంటిస్, ఫ్రాన్సు, మార్చి 5— లండన్ వెళుతున్న రెండు స్పానిష్ విమానాలు నే డిక్కడకు సమీపంలో ఢీ కొనగా 63 మంది మృతిచెందారు. మరొక విమానం కాంగ్‌నాక్ నైనిక విమాన స్థావరంపై దిగింది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్‌లో 5 రోజులు వున్న పిదప ఢిల్లీ పయనం

హైదరాబాద్, మార్చి 6— ఇక్కడ అయిదు రోజులపాటు గడిపిన తరువాత పైనాన్స్ కమిషన్ చైర్మన్ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాత్రి తిరిగి ఢిల్లీ వెళ్ళిపోయారు.

రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులకు సంబంధించి ఆ పిక్కడకు రాలేదని, హైదరాబాద్ వచ్చేముందు తాను ప్రధానిని కలుసుకున్నానని శ్రీ రెడ్డి విలేకరులతో చెప్పారు.

ఢిల్లీ వెళ్ళిన తరువాత కొద్ది రోజులలో తిరిగి ప్రధానిని కలుసుకోవగలనని ఆయన అన్నారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డితోసహా పెక్కుమంది ఆంధ్ర వేర్పాటువాద నాయకులు, ప్రభుత్వోద్యోగుల నాయకులు, వివిధ ఉద్యోగ సంస్థల నాయకులు, రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్, పెక్కుమంది సమైక్యతావాద నాయకులు శ్రీ రెడ్డిని కలుసుకున్నవారిలో వున్నారు.

కొద్దిగా అస్వస్థతచెందివున్న తెలంగాణా వేర్పాటువాద నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ బ్రహ్మానందరెడ్డి కలుసుకున్నారు.

నేటినుంచి రిజర్వు బ్యాంకి ఆఫీసర్ల ఆందోళన ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 6— నదీజలాలు ముఖ్యంగా దుర్భిక్షప్రాంతాలకు ప్రయోజన కరమైన ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించవలసిన నదీజలాల వివాదాలు పరిష్కరించడంలో జరుగుతున్న విలంబనపట్ల కేంద్ర జల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అసంతృప్తి వ్యక్తపరిచారు.

నదీజలాల వివాదాలు త్వరగా పరిష్కరించకపోవడం అవమానకరం కాదా అని శ్రీ ఎ.జి. కులకర్ణి ప్రశ్నించారు.

దానికి శ్రీ రావు సమాధానం చెబుతూ ట్రిబ్యునల్స్‌లో వున్న వివాదాలను పరిష్కరించడానికి చక్కనవకాలం పడుతుందన్నారు. గోదావరి జలాల పరిష్కారానికి ట్రిబ్యునల్ ఇంతవరకు పనిప్రారంభించలేదని ఆయన చెప్పారు. ట్రిబ్యునల్ కోసం ఆగకుండా పని పూర్తిచేసుకోవడానికి ఆ జలాలకు సంబంధించిన రాష్ట్రాలకు మరొక పరిష్కారం పుండగలదన్న ఆశను ఆయన వ్యక్తపరచారు.

త్వరలో జరగనున్న అలీన దేశాల శిఖరాగ్ర సభ

ప్రపంచ సమస్యల పరిష్కారానికి మార్గాన్ని చూపగలదని యుగోస్లావియా ప్రధాని విశ్వాసం

న్యూఢిల్లీ, మార్చి 5— అల్జీర్స్‌లో ఈ ఏడాది జరగనున్న అలీన రాజ్యాల శిఖరాగ్ర సభకు అధిక ప్రాధాన్యం కలదని భారత, యుగోస్లావియాల ప్రధానులు నేడిక్కడ ఉద్ఘాటించారు.

అల్జీర్స్ సమావేశం ఎట్టి పక్షపాతులకు లోనుకాకుండా వ్యక్తిగతంగాను, సమష్టిగాను అలీనదేశాలు బలపడడానికి దోహదగలదని ఆశిస్తున్నట్టు శ్రీమతి గాంధి చెప్పారు.

ప్రధానమైన ప్రపంచ సమస్యలకు పరిష్కారం కనుగొనడంలో అల్జీర్స్ శిఖరాగ్ర సభ ఒక మార్గాన్ని సూచించగలదన్న విశ్వాసాన్ని యుగోస్లావియా ప్రధాని జెమాల్ బిజెడిక్ వ్యక్తం చేశారు.

యుగోస్లావియా ప్రధాని గౌరవార్థం శ్రీమతి ఇందిరా గాంధి నేటిరాత్రి విందు ఏర్పాటు చేశారు.

శ్రీమతి ఇందిరా గాంధి, జెమాల్ బిజెడిక్‌లు నేడు దాదాపు 75 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

వారు తమ చర్చలలో అంతర్జాతీయ పరిస్థితి గురించి, ప్రధానంగా భారత ఉపఖండంలో పరిస్థితి గురించి చర్చించారు.

ప్రధానితో నందినీ సత్పతి చర్చలు

ఒరిస్సాలో రాజకీయపరిస్థితిపై

న్యూఢిల్లీ, మార్చి 5— ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో నేడు చర్చలు జరిపారు.

తాను ఏ పరిస్థితులలో ముఖ్యమంత్రి పదవికిరాజీనామా చేయవలసివచ్చి దీ శ్రీమతి సత్పతి వివరించినట్టు తెలుస్తున్నది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితి గురించి కూడా ప్రధానికి ఆమె వివరించారు.

ఆ తర్వాత శ్రీమతి సత్పతి పలువురు ఎం. పి.లతో కూడా చర్చలు జరిపారు.

'ఆంధ్రసేన విధానంలో మార్పులేదు'

శ్రీ మూదాల జానకిరాం ప్రకటన

మద్రాసు, మార్చి 6— శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వైఖరిని ఆంధ్రసేన సమర్థిస్తున్నట్టుగా హైదరాబాద్‌నుంచి ఆంధ్రసేన కేంద్రకార్యవర్గ సలహాదారు సభ్యుడు శ్రీ ఎం. జి. కృష్ణారెడ్డి ఇచ్చిన ప్రకటనతో ఆంధ్రసేన కేంద్ర కార్యవర్గానికి సంబంధంలేదని ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ మూదాల జానకిరాం ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఎట్టి పరిస్థితులలోను సూత్రప్రాయంగా ప్రధాని అంగీకరించనిదే చర్చలు జరపరాదన్న ఆంధ్రసేన విధానంలో మార్పు లేదని ఆయన స్పష్టీకరించారు.

"సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించాలి"

శ్రీ సి. సుబ్రహ్మణ్యం సూచన

హైదరాబాద్, మార్చి 6— దిగుమతి చేసుకున్న సాంకేతిక విజ్ఞానంతో మాత్రమే ఏ దేశం ప్రగతి సాధించజాలదని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం చెప్పారు.

సాంకేతిక విజ్ఞానం దిగుమతి రోగికి రక్తం ఎక్కించడం వంటిదని, రక్తం ఇవ్వడంవల్ల కొత్త రక్తం ఉత్పత్తికి అవకాశం కలిగినట్టే దిగుమతి సాంకేతిక విజ్ఞానంవల్ల దేశీయ సాంకేతిక విజ్ఞానం పెరగాలని ఆయన అన్నారు.

అయితే ప్రణాళిక శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం పరిశీలన పత్రంపై నాలుగు రోజుల గోష్ఠిని ఆయన ప్రారంభించారు.

అగ్నేయాసియా దేశాల డిపోదె నమిక్ ప్రాంతీయ సమావేశాలను ప్రారంభిస్తూ శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానం మానవ జీవితంలో విప్లవం తెచ్చిందని ఆయన అన్నారు.

కొత్త యురేనియం, పెట్రోల్ నిక్షేపాలను కనుగొనడం అవసరమని ఆయన అన్నారు.

మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు ఆస్ట్రేలియా, చెకోస్లావాకియా, ఫ్రాన్స్, బ్రిటన్, సోవియెట్ యూనియన్ దేశాలను నుంచి శాస్త్రజ్ఞులు హాజరవుతున్నారు.

నదీజలాల వివాదాలు పరిష్కరించడంలో శ్రీ ప్రజాప్యం

డాక్టర్ కె. ఎల్. రావు అసంతృప్తి

న్యూఢిల్లీ, మార్చి 6— నదీజలాలు ముఖ్యంగా దుర్భిక్షప్రాంతాలకు ప్రయోజన కరమైన ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించవలసిన నదీజలాల వివాదాలు పరిష్కరించడంలో జరుగుతున్న విలంబనపట్ల కేంద్ర జల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అసంతృప్తి వ్యక్తపరిచారు.

నదీజలాల వివాదాలు త్వరగా పరిష్కరించకపోవడం అవమానకరం కాదా అని శ్రీ ఎ.జి. కులకర్ణి ప్రశ్నించారు.

దానికి శ్రీ రావు సమాధానం చెబుతూ ట్రిబ్యునల్స్‌లో వున్న వివాదాలను పరిష్కరించడానికి చక్కనవకాలం పడుతుందన్నారు. గోదావరి జలాల పరిష్కారానికి ట్రిబ్యునల్ ఇంతవరకు పనిప్రారంభించలేదని ఆయన చెప్పారు. ట్రిబ్యునల్ కోసం ఆగకుండా పని పూర్తిచేసుకోవడానికి ఆ జలాలకు సంబంధించిన రాష్ట్రాలకు మరొక పరిష్కారం పుండగలదన్న ఆశను ఆయన వ్యక్తపరచారు.

రామచంద్రపురంలో కాకాని బ్రిగేడ్ ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాపేశ్వరం, మార్చి 6 — తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురంలో కాకాని బ్రిగేడ్‌ను స్థాపించారు. ఈ కింది వారిని బ్రిగేడ్ కార్యవర్గంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షుడు: శ్రీ పసుపులేటి దొరయ్య. ఉపాధ్యక్షుడు: శ్రీ అక్కిన సురేష్‌బాబు. కార్యదర్శి: శ్రీ ఎస్. రామకృష్ణ. సహాయ కార్యదర్శి: శ్రీ జి.వి.ఎస్. ప్రభాస్. కోశాధికారి. ఆర్గనైజర్: శ్రీ పి. వెంకట సుబ్బరాజు.

రామచంద్రపురంలో కాకాని బ్రిగేడ్ నిరసనలో శ్రీ మహమ్మద్ అల్లావుద్దీన్ నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు. అయితే సర్వజన ప్రముఖుల కోరికపై ఆయన దీక్ష నిలిపివేశారు. శ్రీ కొప్పూరి జానారెడ్డి అయుక్త ఎగ్జిగ్రహం ఇచ్చారు. కాకాని బ్రిగేడ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున సంపు జరిగింది.

కర్నూలులో శ్రీ జయేంద్ర సరస్వతిస్వామీజీ

కర్నూలు, మార్చి 6— కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతి స్వామీజీ మొన్న అర్ధరాత్రి ఇక్కడకు విచ్చారు. కర్నూలు పట్టణ విశ్వహిందూ పరిషత్తు తరఫున ఆయనకు స్వాగతం ఇచ్చారు.

శ్రీ ఎం. నారాయణదాస్ పరిషత్తు కార్యక్రమాలను వివరించారు. శ్రీ సీతారాములు స్వాగతం చెప్పారు. శ్రీ వై. రామమూర్తి వందన సమర్పణ చేశారు.

స్వామిజీ ఆశీర్వచనం పలికి వెళ్ళారు.

కొత్తగూడెంలో కిరోసిన్ కొరత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, మార్చి 6 — కొత్తగూడెంలో కిరోసిన్ ధర విపరీతంగా పెరిగిందని, లీటరు మూడు రూపాయలు అమ్ముతున్నారని న్యాయవాది, ఖమ్మంజిల్లా ఇందిరా బ్రిగేడ్ కమాండెంట్ శ్రీ ఎస్. కానిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజలలో అధిక సంఖ్యాకులు రాత్రిపేళ పూర్తిగా అంధకారంలో నివశించవలసి వస్తున్నదని, జరిగి పంపిణీ జరిగేటట్టు చూడడంలో పౌరసరఫరా అధికారులు విఫలం చెందారని ఆయన పేర్కొన్నారు.

దురాశాపరులైన వర్తకులు సృష్టించిన కృత్రిమమైన తరవును నివారించకపోతే ప్రజలు పెక్కు ఇబ్బందులకు గురికావలసి వస్తుందని, ప్రజలలో అసాధక దోరణి పెరిగే ప్రమాదం వున్నదని ఆయన హెచ్చరించారు.

ఈ సమస్యను పరిష్కరించగలదని ప్రజలు గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. పి. శరీన్‌పై ఆశ పెట్టుకుని వున్నారని ఆయన అన్నారు.

'కల్లోల పరిస్థితులను రాష్ట్రం తట్టుకోలేదు'

కేంద్ర మంత్రి శ్రీ వెంకటస్వామి ప్రకటన

హైదరాబాద్, మార్చి 6 — ప్రస్తుతం ఢిల్లీలో వున్న ప్రత్యేకాంధ్ర నాయకులు కొన్ని క్లిష్టమైన నిర్ణయాలు తీసికొనే సమయంలో తెలుగు భాష మాట్లాడే నాలుగు కోట్ల ప్రజల బృహత్తర ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొనగలరన్న ఆశాభావాన్ని కేంద్ర కార్మిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి వెలిబుచ్చారు.

అపలే వెనుకబడివున్న ఆంధ్రప్రదేశ్, కల్లోల పరిస్థితులను ఇంకా ఎంతోకాలం తట్టుకొనలేదని, రాష్ట్రాన్ని సంక్షోభపడుస్తున్న సమస్యలకు త్వరితం, శాశ్వతం అయిన పరిష్కారమార్గమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో అక్కడి ప్రజలు పాల్గొనేలా చేయగలదని తెలంగాణాలో ప్రముఖ కాంగ్రెసు నాయకుడైన శ్రీ వెంకటస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాజమండ్రిలో క్రీడాకారుల ఊరేగింపు

ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని బలపరుస్తూ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, మార్చి 5— తూర్పు గోదావరి జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యాన మొన్న సాయంత్రం ఇక్కడ క్రీడాకారుల, క్రీడాకారిణుల ఊరేగింపు జరిగింది.

క్రికెటాటలు, క్రీడాకారిణులు సంఘాలు, క్లబ్బులు, వాలీబాల్ టీమ్స్, ఫుట్‌బాల్, క్రికెట్, టెన్నికాయ్ టీమ్స్, టెన్నిస్ క్లబ్బులవారు, పాఠశాలల, కళాశాలల క్రీడాకారులు ఊరేగింపులో పాల్గొన్నారు.

జై ఆంధ్ర ఒలింపిక్ టార్చ్‌లో శ్రీ ఎం. వీరభద్రరావు, సుందర భాస్కరరావు, నందివాడ వెంకట్రావు, పి. కాళిదాసు, మూరి రెడ్డి చెన్నకేశ్వరరావు నాయకత్వాన రాష్ట్ర విభజన వినాదాలతో ఊరేగింపు జరిగింది.

ప్రత్యేకాంధ్ర కోసం పోరాడుతున్న సంఘాల ప్రతినిధులు కూడా ఊరేగింపులో పాల్గొన్నారు. వీరిలో డాక్టర్లు, లాయర్లు, ఎన్.జి.ఓలు, నల్లపు తరిగిన ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు వున్నారు.

శ్రీ సర్వారాయ మగర్స్ లిమిటెడ్., రిజిస్టర్డు ఆఫీసు

16/1, కమాండర్—ఇన్—చీఫ్ రోడ్, ఎగ్మూరు, మద్రాసు—600008.

నోటీసు

ప్రతి ఒక్కరికి షేర్ హోల్డర్లకు పంపబడిన నోటీసులో తెలియపరచినట్లుగా 1. 30, సెప్టెంబరు 1973తో అంతమయ్యే సంవత్సరానికి డైరెక్టరు రిపోర్టు మరియు ఆడిట్ చేయబడిన బాలెన్సు షీటు మరియు లాభ నష్టముల అకౌంట్ పరిశీలించి, ఆమోదింపచేయుటకు 2. డివిడెండ్లు ప్రకటించుటకు 3. కొనేవన్ ద్వారా రిటైర్ అయ్యేవారి స్థానే డైరెక్టర్లను ఎన్నుకొనుటకు మరియు 4. ఆడిటరు/ఆడిటర్లను ప్రస్తుత సంవత్సరానికినియమించి అతని లేదా వారి రెమ్యూనరేషన్ నిర్ణయించుటకు (శ) సర్వారాయ మగర్స్ లిమిటెడ్, షేర్‌హోల్డర్ల 16వ వార్షిక సర్వసభ్య సమావేశము 1973 మార్చి 29వ తేదీ గురువారం గం. 3.00 లకు 16/1, కమాండర్—ఇన్—చీఫ్ రోడ్, ఎగ్మూరు, మద్రాసు 600008 లో వి కంపెనీయొక్క రిజిస్టర్డు కార్యాలయములో జరుగుతుందని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

నోట్సు: (1) వార్షిక సర్వసభ్య సమావేశములో పాల్గొని, ఓటు చేయుటకు అర్హతగల ఏ సభ్యుడైనను తనకు బదులుగా ఓటు చేసేందుకు ప్రాక్సీని నియమించుటకు అర్హుడై వున్నాడు. అటువంటి ప్రాక్సీ కంపెనీయొక్క సభ్యుడు కానవసరంలేదు. ప్రాక్సీని నియమించుకొనినట్లుగా, సమావేశము ప్రారంభము అయ్యేందుకు నలభై ఎనిమిది గంటల ముందుగా కంపెనీకి తెలియపరచవలయును.

(2) పెండ్ల రిజిస్టరు 21.3.1973 నుంచి 29.3.1973 (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడును. ఆ కాలములో షేర్లట్రాన్స్ఫర్లు జరుగవు.

(3) డివిడెండ్లు ప్రకటించబడ్డయితే 30.4.1973 తేదీన లేదా ఆ తర్వాత చెల్లించబడును.

(4) షేర్ హోల్డర్లు తమ చిరునామాలో మార్పులు ఏవైనా వున్నట్లయితే కంపెనీకి తెలియపరచవలసిందిగా కోరడమైనది.

(బోర్డువారి అనుమతితో)

(సం) యస్. బి. పి. వి. చలపతిరావు,
మేనేజింగ్ డైరెక్టర్.

మద్రాసు.
1.3.1973.

వర్గీకృత ప్రకటనలు

నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా 1973-74వ సంవత్సరమునకు ఏలూరు మునిసిపాలిటీవారి శాలలకు మార్కెట్లు, అంతువరిశాలలు, బోలు గేట్లు మున్నగువాటిని ఆక్రమించుకొని దుకాణము వసూలు చేసుకొనుహక్కును డి.17.3.73వ తేదీనగాని తదుపరి రోజులలోగాని ఉదయము 11.00 గంటలకు శ్రీ కమిషనర్ గారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని ఏలూరు మునిసిపాలిటీ ఆవరణలో బహిరంగముగా 1973-74వ సంవత్సరమునకు పంచుటకు నిర్ణయించిన షరతులతో నోటీసులోని నిబంధనల మేరకు వేలము వేయబడును.

వేలం నోటీసులు మరియు అడిగిన వివరములు వలయువారు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ

మోపర్రులో సమైక్యతావాదుల ఊరేగింపు సభ

కాంగ్రెసుపార్టీ ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మార్చి 6— మొన్న గుంటూరు జిలా తెనాలి తాలూకా మోపర్రులో సమైక్యతావాదుల బహిరంగసభ కాంగ్రెసు వారి ఆధ్వర్యాన జరిగినది. సభకు ముందు షేక్ బాబాలతో ఊరేగింపు జరిగినది.

సభకు ప్రముఖ కాంగ్రెసు నాయకులు శ్రీ నన్నపనేని వెంకటరావు అధ్యక్షత వహించారు. సభను డాక్టరు కొడాలి వీరయ్య ప్రారంభించారు.

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి బొతు సుబ్బారెడ్డి, న్యాయవాదులు శ్రీ సూర్యదేవర మల్లికార్జునరావు, శ్రీ అరిపాటి ధర్మారావు, శ్రీయుతులు అన్నాబత్తుని సత్యనారాయణ, కాకర్లమూడి జాకబ్, గ్రంథి పూర్ణచంద్రరావు ప్రభృతులు సభలో ప్రసంగిస్తూ సమగ్ర ఆంధ్రప్రదేశ్ అవశ్యకతను వివరించారు.

శ్రీ మన్నవ జోసెఫ్ అభినందనలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసినది.

అల్పసంఖ్యాక వర్గాల కార్యకర్తల సమావేశం

తెనాలి, మార్చి 6— మేమూరు విమోచకవర్గం అల్పసంఖ్యాకవర్గాల కార్యకర్తల సమావేశం మోపర్రులో జరిగినది. తెనాలి తాలూకాలోని ఇతర విమోచక వర్గాలనుంచి కూడా కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు.

సమావేశానికి తెనాలి వెనుకబడిన తరగతుల వేదిక వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ దేవరపల్లి బ్రహ్మానందరావు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ క్షౌర వృత్తిదార్ల సంఘం అధ్యక్షులు శ్రీ దాలిపర్తి శేషయ్య సమావేశాన్ని ప్రారంభించారు.

సర్వశ్రీ సత్యపాల్, టి. మాథ్యూస్, శ్రీరాములు, చింతా వీరాంజనేయులు, కాకర్లమూడి జాకబ్‌కవి, దేవరపల్లి వారాయణ, నన్నపనేని వెంకటరావు, మన్నవ జోసెఫ్, ముక్కాల జాన్ ప్రభృతులు ప్రసంగించారు.

రాష్ట్ర సమగ్రతను కోరుతూ ఏడు తీర్మానించారు.

ఖమ్మంలో అధ్యాపకుల సదస్సు

ఖమ్మం, మార్చి 6— ఇటీవల ఖమ్మం జిల్లా పంచాయతీరాజ్ పోస్టు గ్రాడ్యుయేట్ అధ్యాపకుల సదస్సు రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ కె. బుచ్చిరామయ్య అధ్యక్షతన జరిగినది.

ఒకే సర్వీసులో ఒకేరకమైన విద్యార్హతలను కలిగివున్నా ప్రభుత్వం అధ్యాపకులతో సమానంగా పంచాయతీరాజ్ పట్టభద్రులకు అదనపు లెక్చరర్లుగా, అసిస్టెంటు లెక్చరర్లుగా ప్రమోషన్లను ఇవ్వకపోవడం పట్ల వీరు తమ తీవ్రమైన విరసనను తెలియజేశారు.

ఈ పక్షపాత వైఖరిని ప్రభుత్వం దృష్టికి తెస్తూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు వర్తించిన కోటాలో సగం పంచాయతీరాజ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ అధ్యాపకులకు ఇవ్వవలసిందిగా వీరు ఏకగ్రీవంగా కోరారు.

సదస్సుకు దింతకాని ఉన్నత పాఠశాల సహోపాధ్యాయులు శ్రీ డి. వెంకటస్వామి కన్వీనర్‌గా, తిల్లంపాడు ఉన్నత పాఠశాల సహోపాధ్యాయులు శ్రీ సి వి. సూర్యయ్య జాయింట్ కన్వీనరుగా ఎన్నికయారు.

కర్నూలులో పాఠశాలలు తెరిగి ప్రారంభం

విద్యార్థుల హాజరును గురించి ఉపాధ్యాయుల, అధికారుల పరస్పర విరుద్ధ ప్రకటనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మార్చి 6— అన్ని ఉన్నత పాఠశాలలు అప్పర్ ప్రైమరీ, ప్రైమరీ పాఠశాలలు నిన్న తెరిగి తెరవబడినవి. అయితే, చాల కొద్దిమంది విద్యార్థులు మాత్రం తరగతులకు హాజరయ్యారు. పాఠశాలలకు హాజరైన విద్యార్థులు కూడా జై ఆంధ్ర నినాదాలుచేస్తూ బయటకు వచ్చివేశారు. తరగతులకు హాజరైన దాలికలు కూడా బయటకు వచ్చివేశారు.

మార్చి 11వ తేదీ తరువాత విద్యా సంస్థలను తెరవవలసిందని జిల్లా కలెక్టరును కోరడానికి కర్నూలు పట్టణ ఉపాధ్యాయులు నిర్ణయించారు.

పట్టణంలోని పాఠశాలలను, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి వచ్చిన ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ కాళీ విశ్వనాథం, పట్టణ కార్యాచరణ కమిటీ కార్యదర్శి శ్రీ కె. వి. చలపతిరావు, ఏనుటలో చేరవలసిందని ఎన్. జి. ఓ. లకు గవర్నరు చేసిన విజ్ఞప్తి ప్రభావం ఏమీ లేదని చెప్పారు.

జిల్లా విద్యాశాఖాధికారి ప్రకటన

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ నాగభూషణరావు నిన్న విలేకరులతో మాట్లాడుతూ, నెహ్రూ మెమోరియల్ స్కూలులో, ముస్లిం గిరల్స్ హైస్కూలులో 46 శాతం విద్యార్థులు హాజరయ్యారని, పట్టణంలోని మిగిలిన హైస్కూళ్ళలో 25 నుంచి 30 శాతం వరకు విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు.

టీచర్సు గిల్డులో విభేదాలు

జిలా టీచర్సుగిల్డులో విభేదాలు వచ్చినట్టు తెలుస్తున్నది. ఒకవర్గం ఉపాధ్యాయులను సభలో చేరడానికి ఇష్టపడుతున్నారు. రెండవ వర్గం వారు సమ్మె చేయాలంటున్నారు. ఈ విషయంలో వ్యక్తిగతంగా నిర్ణయం చేసుకోవలసిందని ఉపాధ్యాయులకు పిలిచి చెప్పడం జరిగింది. జిల్లా టీచర్సు గిల్డు కార్యదర్శి పదవికి శ్రీ పి. రామిరెడ్డి రాజీనామా దాఖలు చేశారు.

కళాశాలల, హైస్కూళ్ళ విద్యార్థుల సమావేశం

వివిధ కళాశాలల, హైస్కూళ్ళ విద్యార్థులు నిన్న ఇక్కడ టౌను హాలులో శ్రీ మార్కండేయశర్మ అధ్యక్షతన సమావేశమై ప్రత్యేకరాష్ట్రం ఏర్పడేవరకు ఉద్యమాన్ని కొనసాగించాలని నిర్ణయించారు. ప్రత్యేకరాష్ట్ర సమస్యపై చర్చలో విద్యార్థులకు, ఎన్. జి. ఓలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని అధిష్ఠానవర్గాన్ని కోరారు.

అంతకు ముందు సమావేశంలో మదుజనాథ్, కుమారి పద్మీ కుమారి, కుమారి ఎం. సువర్ణ ఫ్రాన్సిస్, శ్రీ శ్యామ్‌ప్రసాద్, శ్రీ సుధాన్ శ్రీ బాషా, శ్రీ నాగేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ వెంకట జంపతి రావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ వసీమ్ అలిఖాన్ వందన సమర్పణ చేశారు.

మార్చి 23 నుంచి టెన్నిస్ పోటీలు

పాణ్యం సిమెంట్ రోలింగ్ టెన్నిస్ కప్ పోటీలు మార్చి 23వ తేదీనుంచి ఇక్కడి క్లబ్ కోర్టులో ప్రారంభమవుతాయి. కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. జిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ తమటీములపేర్లను మార్చి 10వ తేదీలోపల కర్నూలు క్లబ్ కార్యదర్శికి పంపించాలి.

కర్నూలులో రాష్ట్ర జనసంఘ్ కార్యవర్గం సమావేశం

హైదరాబాద్, మార్చి 6— ప్రత్యేక ఆంధ్రోద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు తగు కార్యక్రమాన్ని రూపొందించడానికి జనసంఘం రాష్ట్ర కార్యవర్గం 10, 11 తేదీలలో కర్నూలులో సమావేశమవుతుంది.

ఉద్యమంలోని కాంగ్రెస్‌వాదులు తప్పుకునే ధోరణి కనబడుతున్నందున ఉద్యమం తీవ్రతరం చేసేందుకు నిర్దేశించినట్టు జనసంఘ్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది.

ప్రత్యేకాంధ్రను కోరుతూ గురజ మహిళామండలి జరిపిన ఊరేగింపు దృశ్యం

ఎన్. జి. ఓ. లకు శ్రీ పిన్నమనేని సహాయం

విజయవాడ, మార్చి 6— పట్టిమ కృష్ణా ఎన్. జి. ఓ. ల సహాయనిధికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు నుంచి వంద బస్తాల బియ్యం శ్రీ మెట్లవల్లి చలపతిరావు అధ్యక్షతన జై ఆంధ్ర మహిళా సంఘం, జైఆంధ్ర విద్యార్థి సంఘంవారు ఎనిమిది బస్తాల బియ్యం అందజేశారని సహాయక సంఘం ప్రకటించింది.

సహాయక సంఘంవారు బియ్యం అందజేసినవారికి కృతజ్ఞత తెలిపారు.

"శాసన సభ్యులు రాజీనామా చేయాలి"

కావలి సభలో విద్యార్థి నాయకుని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మార్చి 6 — శాసనసభ్యులు తమ సభ్యత్వాలకు రాజీనామాచేసి, తిరిగి ఎన్నికలలో పోటీచేయాలని విద్యార్థి నాయకుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు సూచించారు.

ఆంధ్రోద్యమం సందర్భంగా పోలీసు కాల్పులలో మూడువందలమంది మరణించారని, ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చూపుతున్న లెక్కలు సరైనవి కావని ఇటీవల ముషీరాబాద్ సెంట్రల్ జైలునుంచి విడుదలై వచ్చిన శ్రీ నాయుడు కావలిలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

జైలునుంచి విడుదలయిన మరొక నాయకుడు, ఆంధ్ర ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ జి. పి. కొండయ్య ప్రసంగిస్తూ జైలు అధికారులు బియ్యం కిలో 2.70 వంతున, చక్కెర కిలో 3.70 వంతున కొంటున్నారని, ప్రభుత్వమే ఈ విధంగా బ్లాక్ మార్కెటింగ్‌ను ప్రోత్సహిస్తున్నదని అన్నారు.

తాను జైలులో వుండగా ఆంధ్రలో నిరాహారదీక్షలలో పాల్గొన్నవారి లెక్కలు కటానని, తన అంచనా ప్రకారం 45 రోజులలో 11 లక్షల మంది దీక్షలలో పాల్గొన్నారని అయన అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన నెల్లూరు జిల్లా వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ పి. సి. సుబ్బారాయుడు మాట్లాడుతూ, వాణిజ్య వర్గాలవారు ఈ పోరాటంలో ఉద్యమకారులతో పూర్తిగా సహకరించాలని, ధనాన్ని అందుపు చేయాలని అన్నారు.

విద్యార్థి నాయకుడు శ్రీ హరిదాసు ప్రసంగిస్తూ ప్రభుత్వం అరెస్టులలో కూడా పాక్షిక వైఖరిని అవలంభిస్తున్నదని ఆరోపించారు.

శ్రీమతి గాంధి రాజీనామా చేయాలని ఆయన సూచించారు.

కాంగ్రెస్‌వాదులపై విమర్శ

నెల్లూరు ఆంధ్ర సంక్షేమ సమితి ఆధ్వర్యాన ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఆంధ్రకేంద్ర కార్యావరణ సమితి కార్యదర్శి శ్రీ కొమరిగిరి కృష్ణ మోహనరావు మాట్లాడుతూ ఢిల్లీలో ప్రత్యేక ఆంధ్ర కాంగ్రెసు నాయకులు జరుపుతున్న చర్చల వల్ల ప్రజలలో అనుమానాలు పెరిగినాయని అన్నారు.

ఆంధ్ర ఉద్యమాన్ని జనసంఘ్ స్వతంత్ర పార్టీలు స్వప్రయోజనాలకోసం వినియోగిస్తున్నాయని ఢిల్లీలో ఆంధ్ర కాంగ్రెసు వాదులు చెప్పడం పరాకాష్ఠ అని. కాంగ్రెస్‌వారే ఆంధ్ర సమస్యను తమ పార్టీ సమస్యగా చిత్రించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.

నర్సారావుపేట సమావేశంలో సంయుక్త కార్యాచరణ సమితి అనుమతిలేకుండా ఎవరూ చర్చలకు వెళ్ళరాదని నిర్ణయించారని, ఈ నిర్ణయాన్ని మొదట ఉల్లంఘించినవారు కాంగ్రెస్ వారేనని ఆయన పేర్కొన్నారు.

సభకు ఆంధ్ర సంక్షేమ సమితి కన్వీనర్ శ్రీ డి. శేషయ్య అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు నాగభూషణరావు, భాదర్, జి. ఆదిశేషశర్మ, శ్రీమతి పైడా సుశీలమ్మ కూడా ప్రసంగించారు. శ్రీ ఆర్. రమణయ్య వందన సమర్పణ చేశారు.

ఉపాధ్యాయుల సమ్మె

ప్రాథమికోన్నత పాఠశాలను తిరిగి తెరవాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ చేసిన విజ్ఞప్తిని ఉపాధ్యాయుల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. అబ్దుల్‌భాదర్ తిరస్కరించారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం నిర్మించేవరకు సమ్మెచేయాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.

పదవులను నమ్మవలదని అయన హెచ్చరించారు.

విద్యుత్ కొరతవల్ల ఇబ్బందులు

విద్యుత్ కొరతవల్ల పనులు నిర్వర్తించడానికి సరపరా కలిపివేస్తున్నారు. ఏలిం గా టెలిగ్రామ్సు టెలిగ్రాఫ్ ఆఫీసులలో టపాలిపోతున్నాయి.

'క్రమశిక్షణతో ఉద్యమం'

అమరావతి సభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం విజ్ఞప్తి

అమరావతి, మార్చి 6 — మొన్న గుంటూరుజిల్లా అమరావతిలో 'ఆంధ్రసేన', మహిళా విభాగాల ఆధ్వర్యాన శ్రీ దండ్లమూడి సుబ్బయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

సభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ, పరస్పర విమర్శలు మాని, నాయకులంతా క్రమశిక్షణతో ఉద్యమాన్ని నడిపవలెనని కోరారు.

సర్వశ్రీ గొతు లక్ష్మన్న, యడ్లపాటి వెంకటరావు, చిర్రావూరి, పొపిల అప్పారావు, రావెల, సోమయ్య, డి. సీతారామయ్య, శ్రీమతి నాగేళ్ళ హనుమాయమ్మ, కుమారి జమ్మశ్రీ కూడా సభలో ప్రసంగించారు.

శ్రీ మారెడ్డి గాంధి వందనసమర్పణతో సభ ముగిసినది.

నాటి ఉదయం అమరేశ్వరాలయం ఎదుట శ్రీమతి మల్లెల కమలమ్మ జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు.

ప్రత్యేక తెలంగాణా ఆందోళన

బయ్యారంలో రిలే నిరాహార దీక్షలు

బయ్యారం, మార్చి 6— ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకు తెలంగాణా కాంగ్రెస్ పోరం వారు ఇచ్చిన విజ్ఞప్తి నను సరించి ఈ క్రింది వారిని బయ్యారం శాఖ తెలంగాణా కాంగ్రెస్ పోరం కార్యవర్గాన్ని సర్పంచ్ శ్రీ ఏపి పోశాలు అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ గుండా రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ, బస్వ వెంకటయ్య, కార్యదర్శి: శ్రీ కొడూరు సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి: శ్రీ సూదనపు వెంకటప్పయ్యనాయుడు. కోశాధికారి శ్రీ తిరుమల సంజీవరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి: శ్రీ రేల అగిరెడ్డి.

బయ్యారం గ్రామంలో ఇటీవల ఎదిరోజులపాటు వందమంది కార్యకర్తలతో రిలే నిరాహార దీక్షలను గాంధి చౌక్ వద్ద నిర్వహించారు. చివరిరోజున పురవీధులలో మేళతాళాలతో గొప్ప ఊరేగింపు జరిగింది.

బహిరంగ సభకు శ్రీ గుండా రాజిరెడ్డి అధ్యక్షత వహించారు. ఖమ్మంజిల్లా ఎంపత్తు అధ్యక్షులు తెలంగాణా కాంగ్రెసు పోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ రామ సహాయం భువనసుందరిరెడ్డి ఎడ్వకేట్ తెలంగాణా కాంగ్రెసు పోరం ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. విశ్వనాథం, ఖమ్మం కాలేజి విద్యార్థి నాయకులు. శ్రీ ముజావరుద్దీన్ ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర పోరాటం కొరకు తీసుకొనవలసిన సత్వర చర్యల గురించి ఉపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంతి గ్రామపంచాయితీల మినిసీరియల్ ఉద్యోగుల సంఘ సెక్రటరీ శ్రీ గోవాడ చలపతిరావు వందన సమర్పణతో కార్యక్రమాలు ముగిశాయి.

పెద్దగూడెం

పెద్దగూడెం, మార్చి 6— మహబూబు నగరం జిల్లా పెద్దగూడెంలో గ్రామీణుల, విద్యార్థుల తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర సాధనకు వంతులవారి నిరాహారదీక్షలను నిర్వహించారు.

ఎలిగేడు

ఎలిగేడు, మార్చి 6— కరీంనగర్ జిల్లా ఎలిగేడు గ్రామ విద్యార్థి కార్యావరణ సంఘం ఆధ్వర్యాన గ్రామంలో విదుకాణాలను, సైకిల్ టాక్సీలను, టెలిఫోను ఎక్స్ఛేంజ్, పోస్టాఫీసును, పాసెంటీలను మూసివేశారు. బహిరంగంగా ఊరేగింపు జరిపారు.

ప్రత్యేకాంధ్ర కోరుతున్న ఆంధ్ర ప్రజా సంఘీభావ సూచికంగా విద్యార్థులందరు "జై ఆంధ్ర" అనే నినాదాలు కూడా చేశారు.

ఊరేగింపుకు విద్యార్థి నాయకులు శ్రీ ఎం. కనకయ్య, శ్రీ జి. లక్ష్మీనారాయణ నాయకత్వం వహించారు.

విద్యార్థి కార్యావరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. కనకయ్య అధ్యక్షతన విద్యార్థులందరు సమావేశమై, తక్షణమే, ఆంధ్రప్రదేశ్‌ను విభజించి, ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలుగా ఏర్పరచవలెనని, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు తర్వాతనే తరగతులకు హాజరు కాగలమని ఏకగ్రీవంగా తీర్మానించారు.

జంట నగరాలను స్వేచ్ఛామండలంగా, కేంద్ర పాలిత ప్రాంతంగా చేయవలెనని కేంద్ర ప్రభుత్వం సూచనను విద్యార్థులు ఖండించారు.

వారితాలలకు హాజరుకావలెనని గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ ఇచ్చిన సలహాను కూడా వీరు తిరస్కరించారు.

కార్యావరణ సమితి ఆదేశానుసారం కార్యకర్తలు దగాలుగా ఏర్పడి కార్యక్రమాన్ని గ్రామ, గ్రామాన క్రమశిక్షణతో అహింసా పద్ధతులలో ఉద్యమాన్ని నిర్వహించవలెనని వీరు తీర్మానించారు.

సర్వశ్రీ జి. లక్ష్మీనారాయణ, శ్రీ ఎం. కనకయ్య జి వి ఎస్. కుమార్, వి. చంద్రమౌళి ఎం. డి. అజీముద్దీన్, తదితరులు ప్రసంగించారు.

ధరలు పెరుగుదల

గోకినేపల్లి, మార్చి 6— ఖమ్మంజిల్లా సేలకొండపల్లి సరిహద్దు గ్రామాలలో నిత్య జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.

స్థానిక దుకాణాలలో జీవితావసర వస్తువుల కొరతవలన పౌరులు చెక్కు ఇబ్బందులు పడుతున్నారు.

గూడూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన ఉచిత వైద్యశాల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, మార్చి 6 — నెల్లూరుజిల్లా గూడూరు లయన్స్‌క్లబ్బువారు పెల్లేటి రామిరెడ్డి క్లబ్బు భవనంలో ఉచిత వైద్య కేంద్రాన్ని గత జనవరి ఒకటవ తేదీనుంచి నడుపుతున్నారు.

లయన్స్‌క్లబ్బు ఉపాధ్యక్షులు డాక్టరు సి. రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యాన డాక్టరు వై. జె. ప్రభాకరరెడ్డి, ఎం. ఎస్. మనోహర్, ప్రభుత్వం షెడికల్ ఆఫీసరు డాక్టరు ఎం. రామణయ్య సంపూర్ణ సహకారాలతో వైద్య శిబిరాన్ని జయప్రదంగా నడుపుతున్నారు. లయన్స్‌క్లబ్బు సభ్యులు అందరూ ఈ శిబిరం నిర్వహణలో తోడ్పడుతున్నారు.

ఇప్పటివరకు 30 వేల మందికి పైగా రోగులకు చికిత్సలు జరిపారు. రోజుకు సగటున అయిదు వందల మందికి పైగా ఉచిత వైద్య చికిత్స పొందుతున్నారు.

లయన్స్ క్లబ్బు వారు ఆరు వేల రూపాయలకుపైగా వెలగల మందులుకొనిఉచితంగా రోగులకు అందచేశారు.

నిరాహారదీక్షలు

గూడూరు, మార్చి 6— కేంద్ర కార్యావరణ సమితి విజ్ఞప్తి ననుసరించి మెన్నటి సామూహిక నిరాహారదీక్షలను ఆంధ్ర యువజన పరిషత్, విద్యార్థి కార్యావరణ సమితి, ఎన్. జి. ఓ. ల సంఘం, ఆంధ్ర ప్రజాపరిషత్, ఆంధ్ర సంక్షేమ సమితి, ఉపాధ్యాయ కార్యావరణ సమితి కార్యకర్తలు, సభ్యులు కొనసాగించారు.

గూడూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘం కార్యాలయ భవనం ఆవరణంలో జరిగిన సామూహిక నిరాహారదీక్షలో పాల్గొన్న ఆంధ్యాక కార్యకర్తలు వెంటనే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించవలెనని వినాదాలిస్తూ గీతాలు పాడారు.

అంతకుముందు రోజున విద్యార్థి కార్యావరణ సమితి, ఎన్. జి. ఓ. ల సంఘం, ఆంధ్ర యువజన పరిషత్తు ఆధ్వర్యాన గూడూరు టౌన్‌లో పెద్ద ఉత్సవం జరిగినది. సాయంత్రం ధర్మరాజస్వామి దేవాలయ మైదానంలో ఆంధ్ర ప్రజాపరిషత్తు ప్రెసిడెంటు శ్రీ సిద్దారెడి వెంకట్రామరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

శ్రీమతి నాగేళ్ళ హనుమాయమ్మ, కుమారి జమ్మశ్రీ కూడా సభలో ప్రసంగించారు.

శ్రీ మారెడ్డి గాంధి వందనసమర్పణతో సభ ముగిసినది.

నాటి ఉదయం అమరేశ్వరాలయం ఎదుట శ్రీమతి మల్లెల కమలమ్మ జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు.

వేలం ప్రకటన

విశాఖపట్నం ఫారెస్టు డివిజను

విశాఖపట్నం. ఫారెస్టు డివిజనులోని జీడిమామిడితోటల యొక్క, మామిడితోటల యొక్క, ఫలసాయమును, జీడీఆకులున్ను, కాటికమ్మయు, వేప బెరుతము, మరియు తదితర అటవీపలసాయమున్నూ, తే 5-3-73 దీ ఉదయం 11.00 గంటల నుండి విశాఖపట్నం డైరీఫారం దగ్గరగావున్న ఇందిరాగాంధీ జూలాజికల్‌పార్కులో, విశాఖపట్నం సోయిల్ కన్సర్వేషన్ సర్కిల్ ఫారెస్టు కన్సర్వేటరువారిచేత గాని వారి అనుమతి పొందిన ఇతర ఆటవీ శాఖాధికారిచేతగాని, బహిరంగముగా వేలం వేయబడును.

వేలంలో పాల్గొనువారు, వివరములకై విశాఖపట్నం ఫారెస్టు డివిజనులో ఏ రేంజి ఆఫీసుదైనను పోస్టుద్వారా, లేక స్వయముగా సంప్రదించవచ్చును.

టి. వి. సుబ్బారావు,
కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు,
సోయిల్ కన్సర్వేషన్ సర్కిలు,
విశాఖపట్నం.

తంతి-తపాల శాఖ

కర్నూలు, అనంతపురంల జోనులలోని తంతి-తపాల భవనమునకు 1973-74 సంవత్సరకాలములో ప్రతి దానికి రు. 5,000లకు ఎక్కువకాని చిన్న పనులు మరియు వార్షిక రిపేరులు చేయుటకు, రాష్ట్ర పి. డబ్ల్యు డి. పి. & టి. సివిల్ వింగ్, పి. & టి. రైల్వేలు, సి. పి. డబ్ల్యు. డి. ఎం. ఇ. ఎస్. బే అప్రూవ్ కాబడిన బిల్డింగ్ కంట్రాక్టర్ల నుంచి పిలువ వేసిన టెండర్లు డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్స్, కర్నూలువారిచే 19-3-73 వరకు కోరబడుచున్నవి. టెండరు ఫారము మరియు ఇతర వివరములకు రు 5.00 లు (వాపసు ఇవ్వబడునది) స్వయంగా లేక మనియార్డరు ద్వారా గాని చెల్లించి ఆఫీసు పనిచేయు రోజులలో ది 12-3-1973 వరకు పొందవచ్చును.

Davp 710 (1173)/72

సౌత్ ఈస్టర్న్ రైల్వే టెండర్లు

గట్టిది స్టోన్ బాలస్ (బ్రావ్/గ్రానైట్ స్టోన్ బాలస్ 1½" నుంచి ¾" వైజాగు గుట్టలుగా సప్లయి చేసి, దిగుమతి ఇచ్చి దానినే వాలేరు డివిజన్‌లోని కొత్తవలస-కిరందుల్ లైనులోని క్రింద పేర్కొన్న స్టేషనవద్ద సీడ్ సెన్ పెంటనే పోయులకు పడివిడిగా పిలువేసిన టెండర్లు (టెండరు నోటీసు నెం. 4/73/kk/wat/Engg) కోరబడుచున్నవి.

1. శ్యాంవరపుకోట-దొడ్డవర-80,000 ఘ. అ. సుమారుగా విలువ రు. 64,000/-;
2. షిమిలిగూడి-అరకు- 80,000 ఘ. అ. సుమారుగా విలువ రు. 64,000/-;
3 అరకు-గోరాపూర్ — 80,000 ఘ. అ. సుమారుగా విలువ రు 64,000/-;
4. గోరాపూర్-దర్లిపుట్-80,000 ఘ. అ. సుమారుగా విలువ రు. 64,000/-;
5. దర్లిపుట్-పాడువా-80,000 ఘ అ. సుమారుగా విలువ రు. 64,000/-;
6. పాడువా-భేజా-80,000 ఘ. అ. సుమారుగా విలువ రు. 64 000/-;
7. భేజా-మాల్‌బంగ్ రోడ్డు-55,000 ఘ అ. సుమారుగా విలువ రు. 44,000/- మరియు.
8. భవ్నీ-బచేలి-80,000 ఘ. అ. సుమారుగా విలువ రు. 64,000/-

అయిటము నెం. (1), (2), (3), (4), (5), (6) & (8) లకు ఎర్నెస్టుమనీ రు. 1,600/-ఒక్కొక్కదానికి అయిటం నెంబరు (7)కు రు. 1,100/-

టెండర్లు 30-3-73 తేదీ గం. 15.00ల వరకు తీసుకోబడి తిరిగి అదే రోజు గం. 15.30 లకు తెరువబడును.

వివరాలుకల టెండరు ఫారములు (అన్‌స్టాంపరకు పిలువలేదు) రు. 5/- (వాపసు ఇవ్వబడదు) ఈ రైల్వే డివిజనల్ కాష్ & పే మాస్టర్, వాలేరుకు గాని లేదా వాలేరు డివిజన్‌లోని ఎ సెక్షన్ మాస్టరు కైవారాని చెల్లించి తీసుకొన్న రశీదును చూపి దిగువ సంతకం చేసినవారి ఆఫీసు నుంచి 29-3-73 వరకు పొందవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్
(ఇంజనీరింగ్)
వాలేరు.

రాలె-మోట వాడకానికి తగినది



అందులకై దృఢముగా చేయబడినది

రాలె ద్విగుణీకృతమైనది. మొదటిది, సైకిళ్ళన్నిటిలో చురుకైనది, అందమైనది. సొగసు, ఉల్లాసమగు దీన్ని త్రొక్కుట ఒక నిజమైన ఆనందం. రెండవది, బరువుమోత, మోటవాడకము కలుగించు ప్రయాసకు తగినట్లు దృఢముగా చేయ బడినది. ఇంతేకాక, దేశములోని అత్యాధునిక సైకిలు కర్మాగారంలో తయారైనందున ఉత్కృష్ట గుణములకు మీకు హామీ నిచ్చును.

విడిభాగాలపై SENIND అన్న గుర్తుకై చూడండి.

Registered User

ARC.105 TEL

దక్షిణ రాష్ట్రాలలో హరేకృష్ణ ఉద్యమ ప్రచారానికి సన్నాహాలు

హైదరాబాద్, మార్చి 6— హరేకృష్ణ ఉద్యమానికి దక్షిణాది కేంద్ర స్థానంగా హైదరాబాద్ నగరాన్ని ఎన్నికచేశారు. ఇక్కడ ఈ కేంద్రస్థానం ఏర్పాటుకు అబిడ్ రోడ్డుకు సమీపాన 15 లక్షల రూపాయిల ఖర్చుతో ఒకభవనాన్ని రెండేళ్ళలో నిర్మిస్తారు.

కారంచేడులో వంద బస్తాల బియ్యం సేకరణ

ఎన్. జి. ఓ. ల సహాయార్థం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, మార్చి 6— ఇక్కడకు సమీపాన వున్న కారంచేడులో శ్రీ ప్రగడ కోటయ్య ప్రభృతులు వీధులవెంట తిరిగి కరించిన వంద బస్తాల బియ్యాన్ని తాలూకా ఎన్. జి. ఓ. లకు పంచే ఏర్పాటు చేశారు.

గ్రామ పెద్దలు శ్రీయుతులు జొన్నకూడి మదన్ మోహన్, కృష్ణమూర్తిదాసు, వాసుదాసు, గోరింట్ల లింగయ్య స్వామి, యార్లగడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, చీరాల తాలూకా కార్యావరణ సంఘం తరపున డాక్టరు కె. పదానందరావు, వై. వి. ప్రభాకర్‌కుమార్, శ్రీయుతులు వేమవరపు వెంకటేశ్వర్లు, వై. శ్రీహరి, వై. ఆర్. కె. రెడ్డి, రాజారెడ్డి, 'ఆంధ్ర సేన' అధ్యక్షులు శ్రీ జొన్నకూడి దుర్గాప్రసాద్, ఎన్ జి ఓ. ప్రతినిధులు, తదితరు గ్రామ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామంలో ఒకచోట శ్రీ కాయన రంగయ్య బస్తా ధాన్యం ఇస్తానని చెబుతుండగా ఆయన భార్య రెండు బస్తాలు ఇవ్వండి, ఇది ఎన్. జి. ఓ.లకు సహాయం అని చెప్పి ఇప్పించారు.

ఇది మొదటి తపా మాత్రమే అని మళ్ళీ మరికొంత వసూలుచేయగలమని గ్రామ పెద్దలు చెప్పారు.

ఈపూరుపాలెం

చీరాల, మార్చి 6— ఇక్కడకు రెండు మైళ్ళ దూరాన వున్న ఈపూరుపాలెంలో గ్రామ కార్యావరణ సంఘం ఆధ్వర్యాన మహిళామండలివారు 30 బస్తాల ధాన్యాన్ని వసూలుచేసి మొన్న శ్రీ ప్ర

జాతీయ జలాల గ్రిడ్ పరిశీలన

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6— జాతీయ జలాల గ్రిడ్‌కు క్షేత్ర పరిశీలనలు 1973-74 మంచి విర్వహించాలని సంకల్పించారు.

ఈ పరిశీలనలకు అయిదుమంచి ఏడు సంవత్సరాల వరకు వ్యవధి పడుతుంది.

వీటికి 15 కోట్లు అవసరమవుతుందని నీటిపారుదల విద్యుత్‌శాఖల ఉపమంత్రి శ్రీ బాల గోవిందవర్మ రాజ్యసభలో శ్రీ నూరత్ ప్రసాద్ ప్రశ్నకు జవాబుగా ఈ విషయం చెప్పారు.

శ్రీ కిషన్ మెహతా

న్యూఢిల్లీ, మార్చి 6— నిలవచేసే ఆహార పదార్థాల ఎగుమతుల అభివృద్ధిసంస్థ చైర్మన్‌గా శ్రీ కిషన్ మెహతా ఇటీవల జరిగిన సంస్థ తొమ్మిదవ సర్వసభ్య సమావేశంలో తిరిగి ఎన్నికయ్యారు.

ఓడలే వాణిజ్య మంత్రిత్వశాఖ సలహా సంఘానికి కూడా శ్రీ మెహతా సభ్యులుగా తిరిగి నియమితులయ్యారు.

శ్రీ మెహతా ఇండియాలోని కోకాకోలా కంపెనీ మార్కెటింగ్ డైరెక్టరు, పోల్సన్స్ కంపెనీలో డైరక్టరు కూడా. ఆయన ప్రొటీన్స్ ఫుడ్ అసోసియేషన్, ఆల్ ఇండియా ఫుడ్ ప్రిజర్వర్స్ అసోసియేషన్, ఇండో-అమెరికా వాణిజ్య మండలి సభ్యులు.

నిర్బంధ ప్రాథమిక విద్యాపథకం

లోకసభలో సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 6—14 సంవత్సరాల వయస్సుగల పిల్లలవరకు నిర్బంధ ప్రాథమిక విద్య ఏడు సంవత్సరాలలో గరపాలన్న లక్ష్యం అయిదవ పంచవర్ష ప్రణాళిక చివరివరకుకూడా సాధించలేకపోవడంపట్ల నిన్న లోకసభలో సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

శ్రీ కె. లక్కప్ప అడిగిన ప్రశ్నకు, అందుపై వచ్చిన అనేక అనుబంధ ప్రశ్నలకు విద్యాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ డి. పి. యాదవ్ సమాధానం చెబుతూ, ఆరు-పదకొండు సంవత్సరాలమధ్య వయస్సుగల పిల్లలకు నిర్బంధ ప్రాథమికవిద్య గరపాలన్న లక్ష్యం అయిదవ ప్రణాళికాంతానికి పూర్తిగా సాధిస్తామని, పదకొండు ఎన్నాళ్లుగు సంవత్సరాలమధ్య వయస్సుగల పిల్లల విషయంలో సుమారు 85 శాతం సాధించ గలమని చెప్పారు.

సమ్మె కొనసాగింపుకు రాష్ట్ర విద్యుచ్ఛక్తి సిబ్బంది నిర్ణయం

విజయవాడ, మార్చి 6— విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆంధ్ర జిల్లాలలోని కార్యదర్శులతో కూడిన రాష్ట్ర కార్యవర్గం సమావేశం యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ పి. సత్యనారాయణరావు అధ్యక్షతన మొన్న ఇక్కడ జరిగినది.

సమ్మె పరిస్థితిపై సుదీర్ఘమైన చర్చలు జరిపి, సమ్మె కొనసాగింపుకు సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. ఎ. ఎస్. కామేశ్వరరావు సమ్మెలో వున్న ఉద్యోగస్తులకు ప్రజలు, వాణిజ్య సంస్థలు అందజేస్తున్న కృతజ్ఞతలను తెలియచేశారు.

పార్వతీపురంలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రదర్శన

ఆమరణ నిరశనదీక్ష కొనసాగిస్తున్న ఇద్దరు కేరళీయులపట్ల సానుభూతి సూచకంగా

పార్వతీపురం, మార్చి 6— ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటు చేయాలని కోరుతూ ఆమరణ నిరశనదీక్ష కొనసాగిస్తున్న ఇద్దరు కేరళీయుల పట్ల సానుభూతి సూచకంగా సుమారు మూడువందల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు నిన్న పార్వతీపురం ముఖ్య వీధులలో ఊరేగింపు జరిపారు.

శ్రీ ఓ. వేలుమాధవన్ శ్రీ ఆర్. వి. కృష్ణమూర్తి ఆమరణ నిరశనదీక్ష ప్రారంభించి నిన్నటితో అయిదు రోజులైంది. ఒక్కొక్కరు 15 పౌనుల బరువు తగ్గిపోయినప్పటికి, వారు ఉత్సాహంగా వున్నట్టు పట్టణ కార్యాచరణ కమిటీ అధ్యక్షుడు శ్రీ సిహెచ్. సూర్యనారాయణ తెలియజేశారు.

నిషేధాజ్ఞలు ధిక్కరించినందుకు ఇద్దరు ఆందోళనకారులకు శిక్షలు విధించినందుకు కూడా వారు విరసన తెలియజేశారు. నిషేధాజ్ఞలు ధిక్కరించినందుకు శ్రీ పతివాడ సత్యనారాయణ, శ్రీ జి. సత్యనారాయణలకు జైలు శిక్షలు విధించారు.

ఇచ్ఛాపురం వ్యాపారస్తుల వితరణ

ఇచ్ఛాపురం, మార్చి 6— ఇచ్ఛాపురం వాణిజ్య సంఘం తమ సభ్యులనుంచి మూడు వేల రూపాయలు వసూలు చేసి, ఆ మొత్తాన్ని ఎన్. జి. ఓ. లకు, ఉపాధ్యాయులకు పంచిపెట్టారు. గత మూడు నెలల నుంచి ప్రభుత్వోద్యోగులకు అప్పు ప్రాతిపదికపై ఆహారధాన్యాలు ఇవ్వడం ద్వారా వాణిజ్య వర్గాలు సహాయం చేస్తున్నాయని సంఘ కార్యదర్శి శ్రీ వి. వరాహనరసింహం తెలియజేశారు.

"ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటు చేయాలి"

ప్రధానికి లంకపట్నం హరిజన యువకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, మార్చి 6— లంకపట్నం పద్ది నిన్న ఉదయం శ్రీ సోము పైడిరాజు అధ్యక్షతన జరిగిన హరిజన యువజన సంఘ సమావేశంలో, వెంటనే ప్రత్యేక ఆంధ్రను ఏర్పాటుచేయవలసిందని ప్రధాన మంత్రిని కోరుతూ ఒక తీర్మానాన్ని చేశారు.

శ్రీ బండి పైడిరాజు, శ్రీ సోము గుడు మూర్తి, శ్రీ సిహెచ్. ధర్మారావు, తదితరులు సభలో ప్రసంగించారు

ప్రభుత్వానికి వాణిజ్య సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

ప్రతిరోజు సాయంత్రం 7 గంటల తరువాత కూడా దుకాణాలు, వ్యాపార సంస్థలు తెరచి వుంచడానికి అనుమతి ఇవ్వవలసిందని వాణిజ్య మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. శ్రీనివాసరావు కార్మిక శాఖ కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు.



విజయవాడ — విజయ టాకీస్‌లో

ప్రతి రోజూ 3 ఆటలు — ఆదివారం 4 ఆటలు

రామయ్యను చూడండి. హాయిగా ఈజీచైరులో కూర్చున్నాడు; కాలుమీద కాలు వేశాడు; ఏదో చదువుకొంటున్నాడు. నిశ్చింతగా! అతని భార్యా బిడ్డలు ముచ్చటగా, చిదానందంగా ఉన్నారు! సంసారం అతనికి అక్షరాల ప్రేమసుధాసారం!

తనకొడుకు పెద్దచదువు చదవాలనీ, బాగా వృద్ధిలోకి రావాలనీ, అందరు తండ్రులలాగానే రామయ్యకూడా కోరాడు. కాని, అంతటితో ఆగలేదు. తను ఉన్నా, లేకపోయినకూడా తన కొడుకు చదువు నిరాఘాటంగా సాగిపోవటానికి, అతను జీవితంలో కాళ్లు నిలద్రొక్కుకోడానికి, లక్షణంగా ఏర్పాటుచేశాడు రామయ్య. ఎలాగంటారా? విద్యా విషయిక ఎండోమెంట్ పట్టా తీసుకున్నాడు! తనకొడుకు పెద్దచదువు సలక్షణంగా సాగుతుందని అతని భీమా! అంతకన్నా ఏతండ్రి మాత్రం కోరగలదేమిటి?

వివరాలు తెలుసుకోడానికి, మీకు దగ్గిరలోగల భీమా కార్యాలయానికి దయచేయండి.

జీవితభీమాను మించినది మరియేదియులేదు

EP.LIC.20 14



పూర్తి వివరములకు యీ అడ్రసుకు సంప్రదించండి: మద్రాసు: ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ బిల్డింగ్, 151 మౌంట్ రోడ్, ఫోను: 86193 ■ మదురై: C/o. ఇండియన్ ఎయిర్‌లైన్స్, పాండ్యన్ హౌస్, వెస్ట్ వెలుమాళ్ మేస్త్రీ స్ట్రీట్, ఫోను: 22786 ■ కోయంబత్తూరు: C/o. ఇండియన్ ఎయిర్‌లైన్స్, ఇండియా హౌస్, ట్రిచి రోడ్, ఫోను: 22743 ■ కొచ్చిన్: ఎయిర్-ఇండియా హౌస్, ఎర్నాకుళమ్ సౌత్, మహాత్మా గాంధీ రోడ్, కొచ్చిన్-16, ఫోను: 31295, 32465 & 33276 ■ హైదరాబాదు: 5-9-88, ఫతే మైదాన్, ఫోను: 36747 ■ బెంగుళూరు: 64, మహాత్మా గాంధీ రోడ్, ఫోను: 50165 & 51344 ■ మంగుళూరు: C/o. ఇండియన్ ఎయిర్‌లైన్స్, మోతి మహల్ హోటల్, ఫ్లవర్ రోడ్, ఫోను: 4669 ■ త్రివేంద్రం: ది గ్రేన్, 9/675 శాస్త మంగళం ■ విశాఖపట్నం: C/o. ఇండియన్ ఎయిర్‌లైన్స్, 24-1-21 జాంపన్ స్ట్రీట్, ఫోను: 2673 & 4665.
లేక మా జెనరల్ సేల్స్ ఏజెంటులైన ఇండియన్ ఎయిర్‌లైన్స్‌ను (మద్రాసులో తప్ప) లేక మీ ట్రావెల్ ఏజెంటును సంప్రదించండి.

మీరు నిజమైన ఉపయోగదారులైనచో ఇంపోర్టెడ్ బాల్, రోలర్ & టేపర్ బేరింగ్స్-ఎస్ టి సి. కంట్రోల్డ్ ధరలకు దిగువ వారినుండి పొందగలరు
ధిరాజ్‌లాల్ మొరార్జి
(స్థాపితం: 1937)
37-ఎ, నరిమన్ స్ట్రీట్, బొంబాయి-3.
ఫోనులు: 323283-323985-323986
గ్రామ్స్: "SELFMADE"
టెలెక్స్: 011-2848.

ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక చదవండి

నేడే ప్రారంభము
నాంపల్లి స్టేషన్ రోడ్డు, హైద్రాబాద్‌నందు

హైదరాబాదు ఆర్చ్‌బిషప్ ఘనత వహించిన రెవరెండ్ అరుళప్ప అధ్యక్షత వహించుటకు దయతో అంగీకరించారు. మేడక్ డయోసిస్ బిషప్ రైట్ రెవరెండ్ H.D.L. అబ్రహాం గారు ఈ జనతా బజారుకు ప్రారంభోత్సవం జరుప సమ్మతించారు

అన్నింటికి ఒకే సరసమైన ధర, ఉత్తమమైన నాణ్యతగల భారతదేశపు మిక్కిలి పెద్ద డిపార్ట్‌మెంటల్ స్టోర్

ధరలు పెరిగిపోతున్నాయని మీరు ప్రతి నిముషం బాధపడుతూండనక్కరలేదు. జనతా బజార్ లో మీకు మిక్కిలి సరసమైన ధరకు మిక్కిలి నాణ్యమైన సరుకులు మాత్రమే ఇవ్వబడతాయి. కాగా ఈ నాణ్యత, సేవ సర్వోచితమైనవి.

జనతా బజార్ సంపన్నంగా అలంకరించబడి చక్కగా అమర్చబడిన ఒక చిన్న ఆధునిక డిపార్ట్‌మెంటల్‌స్టోరు. ఇక్కడ మీకు ఒకే అచ్చాదన క్రింద-గుండుసూదినుంచి తిండి సరుకులవరకు-సర్వం ఎనలేని నాణ్యతతో ఎంత సరుకైనా లభిస్తుంది.

అత్యంత ఉత్సాహకరమైన ఈ ఆధునిక పరిసరాలలోకి అడుగు పెట్టటం మీకు ఆనందదాయకంగా ఉండగలదు.

1. మిమ్మును సౌకర్యంగా ఉల్లాసంగా ఆయా చోట్లకు తిప్పటానికి పూర్తి ఆటోమాటిక్ లిఫ్టు
2. ప్రతి కౌంటరులోను ప్రదేశమంతటా ప్రసారం చెయ్యబడు స్టీరియో సంగీతం
3. అల్పాహారపు బార్‌లు, విశ్రాంతి స్థలాలు
4. లోపల వెయ్యిమందికి పైన సకాలంలో సరుకులు కొనుక్కొనేందుకు సదుపాయాలు
5. 100 కార్లకు పార్కు చేసుకొనేందుకు వసతులు

జనతా బజార్‌లో కొనటంవల్ల పొందే విస్పష్టమైన లాభాలవల్ల మీకు కావలసిన ప్రతిదానికీ ప్రతిదినం ఈ చోటుకి రావాలని మీరు తీర్మానించుకొనవచ్చును.

ఒక్కమారు వచ్చి చూస్తే ఈ చోటు మీకు ఆర్థికంగా ఎంత ఉత్తమంగా లాభకరమైనదో తెలియగలదు. మీ సేవాపేక్షితులమై మీ రాకను ఆకాంక్షిస్తున్నాము.



janata bazzar
జనతా బజార్
(ప్రొప్రయిటర్లు: బోలాకి ట్రేడింగ్ కం. ప్రై. లిమిటెడ్)
నాంపల్లి స్టేషన్ రోడ్డు, హైదరాబాద్-1.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor: Narla Venkateswara Rao